కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 1, అక్టోబర్ 2026 16 పేజీలు

సిరిసిల్లలో గెలిపిస్తే ఢిల్లీని ఒప్పించి

మంత్రిని చేస్తా...



2లో

సిరిసిల్ల బ్యూరో , సెప్టెంబర్ 30, ప్రభాతవార్త రానున్న ఎన్నికలలో సిరిసిల్లలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే ఢిల్లీ హై కమాండ్ ను ఒప్పించి మంత్రివర్గంలోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా జూనియర్ కళాశాల మైదానంలోని హెలిపాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ జి. మహేష్ బాబాసాహెబ్ ఘన స్వాగతం పలికారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి సభా ప్రాంగణం వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు.సిరిసిల్లలో చేనేత, పవర్లూమ్ వస్త్ర ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్న నేత బజారు నిర్మాణ పనులకు, సిరిసిల్ల, వేములవాడలో రూ.200 కోట్ల చొప్పున నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణ పనులకు, వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా రూ.99.40 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

ప్రజలు ఓట్లతో వేలకోట్ల అక్రమ సంపాదన : రేవంత్ రెడ్డి



వెయ్యి రోజుల పాలనలో నేత కార్మికుల కోసం 1,741 కోట్లు ఖర్చు

రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ.1,700 కోట్ల నిధులు మంజూరు

345.78 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సిరిసిల్లలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి



అన్న.. ఖైరతాబాద్ అయిన.. రేపు హుజురాబాద్ అయిన..

గెలుపు మనదే..



జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: రాష్ట్రంలో గడిచిన మూడు సంవత్సరాలలో రాజకీయంగా అనేక మలుపులు అన్ని పార్టీలలో చోటు చేసుకున్నాయి. ఇటీవల ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ శాసనసభ సభ్యత్వాన్ని కోర్టు రద్దు చేయడంతో ఖైరతాబాద్‌లో అక్కడ ఉపఎన్నిక అనివార్యం అయింది. దీనికి తోడు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి పలువురు ... 16లో



నిస్సహాయతతో కలెక్టరేట్ గడప తొక్కే పేదల కన్నీరు తుడవాలి..

9లో

కరీంనగర్ నగర అభివృద్ధికి సహకరిస్తున్న బండి సంజయ్‌కు కృతజ్ఞతలు

వివిధ అభివృద్ధి భవనాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి

రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీకి వెళ్తాం

కరీంనగర్,ప్రభాతవార్త: సమస్యతో, బాధతో, నిస్సహాయ స్థితిలో కలెక్టరేట్ గడప తొక్కే ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉందనే నమ్మకం కలిగించేలా సమీకృత జిల్లా కలెక్టరేట్ పనిచేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను కుటుంబ సభ్యుల సమస్యలుగా భావించి పరిష్కరించాలని వారి కన్నీరు తుడవాలని పేర్కొన్నారు. ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించే విధంగా పనిచేయాలన్నారు.

సిరిసిల్లలో గెలిపిస్తే ఢిల్లీని ఒప్పించి మంత్రి ని చేస్తా...

ప్రజలు వేసిన ఓట్లతో వేలకోట్ల అక్రమ సంపాదన

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వెయ్యి రోజుల పాలనలో నేత కార్మికుల కోసం 1,741 కోట్లు ఖర్చు

రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ.1,700 కోట్ల నిధులు మంజూరు

345.78 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సిరిసిల్లలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి

సిరిసిల్ల బ్యూరో , సెప్టెంబర్ 30, ప్రభాతవార్త రానున్న ఎన్నికలలో సిరిసిల్లలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే ఢిల్లీ హై కమాండ్ ను ఒప్పించి మంత్రివర్గంలోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా జూనియర్ కళాశాల మైదానంలోని హెలిపాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ జి. మహేష్ బాబాసాహెబ్ ఘన స్వాగతం పలికారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి సభా ప్రాంగణం వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు.సిరిసిల్లలో చేనేత, పవర్‌లూమ్ వస్త్ర ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్న నేత బజారు నిర్మాణ పనులకు, సిరిసిల్ల, వేములవాడలో రూ.200 కోట్ల చొప్పున నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణ పనులకు, వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా రూ.99.40 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, తంగళ్లపల్లి, వీర్నపల్లి, వేములవాడ రూరల్, రుద్రంగి మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాలు, వేములవాడలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణ పనులకు, రుద్రంగిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థంతో నిర్మించనున్న గోదాములు, అనుబంధ యూనిట్ల నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులతో కలిసి శంకుస్థాపన చేశారు.పెద్దూరులో నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవనాన్ని, వేములవాడలో మహిళా పోలీస్ స్టేషన్‌ను, వేములవాడ, సిరిసిల్లలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ధైర్యం, దైవం కలిసి వెలిసిన ప్రాంతం సిరిసిల్ల అని అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో దైవచింతనతో పాటు, తమ పూర్వీకులు నిజాం రజాకార్లపై చేసిన వీరోచిత పోరాటానికి సిరిసిల్ల ప్రజలు వారసులని పేర్కొన్నారు.సిరిసిల్ల అంటే సిరులకు నిలయమని, అయితే పదేళ్ల టీఆర్ఎస్ హయాంలో సిరిసిల్ల ఉరిసిల్లగా మారిందని అన్నారు. మనిషి నాగరికతకు మొదటి అడుగు వస్త్రమని, వస్త్ర పరిశ్రమకు అసలైన చిరునామా సిరిసిల్ల అని పేర్కొన్నారు. వేలాది కుటుంబాలు వస్త్ర పరిశ్రమను నమ్ముకుని జీవనం సాగిస్తున్నాయని, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన చీరలు, అగ్గిపెట్టెలో పెట్టగలిగేంత సన్నని చీరలను తయారు చేసే నైపుణ్యం ఇక్కడి చేనేత కార్మికుల సొంతమని అన్నారు. 2009 నుంచి 2023 వరకు అరడజను సార్లు జరిగిన ఎన్నికల్లో కేటీఆర్ గెలిచినప్పటికీ చేనేత కార్మికుల ఆత్మహత్యలను ఎందుకు ఆపలేదని, కార్మికుల గల్ఫ్ వలసలు ఎందుకు ఆగలేదని ప్రజలు ఆలోచించాలని అన్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లిన కార్మికులు ప్రమాదవశాత్తు మరణించినప్పుడు కనీసం వారి మృతదేహాలను స్వస్థలాలకు తీసుకురాలేని పరిస్థితి గత పాలనలో ఉండేదని అన్నారు.

గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ రూపొందించాలని స్థానిక నాయకులు కోరగా, విదేశాల్లో ప్రమాదవశాత్తు కార్మికులు మరణిస్తే మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకురావడంతో పాటు సంబంధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ముఖ్యమంత్రి తెలిపారు. 2004, 2006, 2008 సంవత్సరాల్లో మూడుసార్లు కరీంనగర్ జిల్లా ప్రజలు కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించినప్పటికీ 2009లో కేసీఆర్ పాలమూరుకు వలస వెళ్లారని అన్నారు. గత పాలకులపై అవినీతి ఆరోపణలు చేస్తూ, కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్ల అవినీతికి పాల్పడిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. అమెరికాలో ఎన్ని బాత్రూంలు కడిగారో, వేల కోట్లు ఎలా సంపాదించారో కేటీఆర్ వెల్లడించాలని అన్నారు.గోదావరి జలాలను అడ్డం పెట్టుకుని మానేరు ఇసుకను దోచుకున్నారని ఆరోపిస్తూ, నేరెళ్ల బాధితులు ఇందుకు సజీవ సాక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్‌ను ఇక్కడికి తీసుకువస్తే పోలీసులు నిర్బంధించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

మిడ్‌మానేరు డ్యాం ముంపులో ఇళ్లు కోల్పోయిన కేసీఆర్ కుటుంబ సభ్యులు ఇళ్ల స్థలాలు పొందలేదా అని ప్రశ్నించారు. సిరిసిల్ల ప్రజల ఓట్లు కేటీఆర్‌కు పచ్చనోట్లుగా మారాయని ఆరోపించారు. వేములవాడ శివయ్య, భద్రాచలం రామయ్యను మోసం చేసిన వ్యక్తి కేసీఆర్ ఒక్కరేనని వ్యాఖ్యానించారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేశామని, వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎమ్మార్వో కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సిరిసిల్లలో మార్పు రాబోతోందని, ప్రజల కలలో ఆనందం కనిపిస్తుందని అన్నారు. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో ఒక పద్మశాలి బిడ్డను శాసనమండలికి పంపించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన అభ్యర్థికి మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.మానేరు నదిపై నిర్మించిన చెక్‌డ్యాంలు కొట్టుకుపోయి కేసీఆర్ ఇంట్లో నోట్ల కట్టలుగా తేలాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీలు 9, 10, 11, 12 పూర్తి చేయకుండా పెండింగ్‌లో పెట్టడం వల్ల ఇక్కడి రైతులకు గోదావరి జలాలు చేరలేదని అన్నారు.కుటుంబ పాలన కావాలో, ప్రజాపాలన కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. గత పాలకులు పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించారా అని ప్రశ్నించారు. పదేళ్ల సమయం పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించేందుకు సరిపోలేదా అని అన్నారు. గత పాలకులు పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, బతుకమ్మ చీరల్లో కమిషన్లు కొట్టేశారని ఆరోపించారు. బతుకమ్మ చీరలకు సంబంధించిన రూ.350 కోట్ల బకాయిలను ప్రజా ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు.రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం వంటి పథకాలను గత పాలకులు అమలు చేయలేదని అన్నారు. ప్రస్తుతం కోటి ఆరు లక్షల కుటుంబాలకు చెందిన 3 కోట్ల 46 లక్షల మంది లబ్ధిదారులకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని, మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం రూ.12 వేల కోట్లు చెల్లించిందని అన్నారు. ఈ పండుగకు ప్రభుత్వం చిలక చీరలను పంపిణీ చేస్తుందని తెలిపారు.రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు, రుణమాఫీ కింద రూ.20,614 కోట్లు రైతులకు చెల్లించామని తెలిపారు. 75 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని, రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించామని పేర్కొన్నారు.నేటి పాలనలో శ్రీకాంతాచారి తల్లిని మహిళా కమిషన్ సభ్యురాలిగా, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, వేములవాడ రాజన్న సాక్షిగా ప్రజాపాలన2 తెలంగాణ రాష్ట్రంలో తప్పనిసరిగా వస్తుందని అన్నారు. సిరిసిల్ల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకుడి ప్రతి ఎన్నికకు ఆస్తులు పెరుగుతున్నాయని, ఏ వ్యాపారం చేస్తే ఆస్తులు పెరిగాయో చెప్పాలని ప్రశ్నించారు.నేరెళ్ల ఘటన సమయంలో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమారిని తీసుకువస్తే ఘటన స్థలానికి వెళ్లకుండా పోలీసులతో అడ్డుకున్నారని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో అబద్ధాలతో ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కోట్ల రూపాయల్లో జీతాలు తీసుకుంటున్న ప్రతిపక్ష నాయకుడు ఫామ్‌హౌసేకే పరిమితమయ్యారని విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కులగణన నిర్వహించి రాష్ట్రంలో 50 శాతానికి పైగా బీసీలు ఉన్నారని డాక్యుమెంట్ ప్రచురించామని తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సిరిసిల్ల నేతన్నల నైపుణ్యం ప్రపంచ ఖ్యాతి గాంచిందని అన్నారు. రైతన్న ప్రజలకు అన్నం పెడితే, నేతన్న ప్రజల గౌరవాన్ని కాపాడుతున్నారని పేర్కొన్నారు.

గత పాలకులు సిరిసిల్ల నేతన్నలకు పెట్టిన రూ.500 కోట్ల బకాయిలను ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చెల్లించిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా రూ.50 కోట్ల మేరకు రుణాలను మాఫీ చేశామని తెలిపారు. వేములవాడలో రూ.50 కోట్లతో నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుత పాలనలో 365 రోజులు చేతినిండా పని ఉండేలా ప్రభుత్వమే ఆర్డర్లు కల్పించిందన్నారు. మహిళలు పెళ్లిళ్లకు కూడా కట్టుకొని వెళ్లే విధంగా నాణ్యమైన చీరలను అందిస్తున్నామని తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, డిసెంబర్ 2023లో ప్రజాపాలన రాష్ట్రంలో వచ్చిన తర్వాత రైతుల సంక్షేమం, ప్రజలకు మౌలిక వసతుల కల్పన, ప్రజా సంక్షేమం, నేతన్నల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.

బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రతిపక్షాలు శాసనసభ సమయాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజా సమస్యలపై చర్చకు అవకాశం లేకుండా చేస్తున్నాయని అన్నారు. గత పాలకులు పదేళ్లు పాలించి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని పేర్కొన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, నేతన్నలకు, ముంపు గ్రామాల ప్రజలకు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమాత్రం అమలు చేయని పాలన సాగించారని విమర్శించారు. ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన అన్ని గ్యారెంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.నేరెళ్ల ఘటన సమయంలో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమారిని తీసుకువచ్చి న్యాయం చేయాలని పోరాటం చేశామని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నేరెళ్ల బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు.వేములవాడ ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక సలహాదారులు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమూరి నరేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, మదన్‌మోహన్ రావు, లక్ష్మీకాంతరావు, డాక్టర్ సంజయ్, శ్రీగణేష్, నాగరాజు, కుంభం అనిల్ రెడ్డి, నవీన్ యాదవ్, సంపత్ కుమార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మంత్రులు, ప్రభుత్వ విప్‌లు, వివిధ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల ఒత్తిడిలో సింగరేణి..

సంఘాల మధ్య సమరం.. బకాయిల భారంతో ఆర్థిక ఒత్తిడి

లాభాల వాటాపై కార్మికుల్లో ఎదురుచూపులు

ఓసీపీల్లో కాంట్రాక్టర్ల పాత్రపై విమర్శలు

సంఘాల ఆధిపత్య పోరుకు సింగరేణి వేదిక

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి కొనసాగుతున్నా.. సంస్థ ఆర్థిక వ్యవహారాలు, కార్మికుల ప్రయోజనాల చుట్టూ వివాదాలు ముదురుతున్నాయి. సంస్థకు రావాల్సిన బకాయిలు, లాభాల వాటా, కార్మికులకు ఇచ్చిన హామీల అమలు, కాంట్రాక్టు విధానం వంటి అంశాలు ఒకవైపు ఉంటే.. గుర్తింపు కార్మిక సంఘంపై పట్టు సాధించేందుకు వివిధ సంఘాల మధ్య పోటీ మరోవైపు కొనసాగుతోంది. దీంతో సింగరేణి వ్యవహారం కార్మిక సమస్యలకే పరిమితం కాకుండా రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంటోంది.మంగళవారం రామగుండం నియోజకవర్గంలోని ఎన్టీపీసీ కృష్ణానగర్‌కు వచ్చిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సింగరేణి పరిస్థితిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒకప్పుడు వేల కోట్ల రూపాయల డిపాజిట్లతో బలంగా ఉన్న సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టేశారని ఆరోపించారు. కార్మికులకు జీతాలు చెల్లించేందుకు కూడా బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బకాయిల భారమేనా?

సింగరేణికి రావాల్సిన బకాయిలు సంస్థ ఆర్థిక వ్యవహారాల్లో కీలకంగా మారాయి. మరోవైపు ఉత్పత్తి, విస్తరణ, యంత్రాల కొనుగోలు, కార్మికుల వేతనాలు, సంక్షేమ వ్యయాలు కొనసాగించాల్సి ఉండటంతో సంస్థపై ఆర్థిక ఒత్తిడి ఉందని కార్మిక సంఘాలు ప్రస్తావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సంస్థ ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం, యాజమాన్యం స్పష్టమైన గణాంకాలను వెల్లడించాలని డిమాండ్లు వస్తున్నాయి.ఈటల రాజేందర్ సైతం సంస్థ ఆర్థిక పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం, సంస్థ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

లాభాల వాటాపై ఎదురుచూపులు

కార్మికులకు లభించే లాభాల వాటా అంశం మరోసారి తెరపైకి వచ్చింది. సంస్థ లాభాల్లో కార్మికులకు వాటా ప్రకటించాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులకు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా హామీల అమలులో జాప్యం చేస్తోందని ఆరోపించారు.లాభాల వాటా, ఉద్యోగాల భర్తీ, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు, సంక్షేమం వంటి అంశాలపై వివిధ కార్మిక సంఘాలు తమ డిమాండ్లను వినిపిస్తున్నాయి. దీంతో సింగరేణిలో కార్మిక సమస్యలపై పోరాటంతోపాటు సంఘాల మధ్య రాజకీయ ఆధిపత్య పోటీ కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

ఓసీపీల్లో కాంట్రాక్టర్ల పాత్ర

ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు కాంట్రాక్టర్ల మయంగా మారాయని ఈటల రాజేందర్ ఆరోపించారు. కార్మికుల ఉద్యోగ భద్రత, సంక్షేమాన్ని కాపాడా లని కోరారు. ఓసీపీల్లో కాంట్రాక్టు విధానం విస్తరిస్తున్న నేపథ్యంలో శాశ్వత ఉద్యోగాలు, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు, భద్రత వంటి అంశాలు కార్మిక సంఘాలకు కీలకంగా మారాయి.సింగరేణి కార్మికులు సంఖ్యాపరంగా పెద్ద వర్గం కావడంతో సంస్థలో ఏ సమస్య తలెత్తినా దానికి రాజకీయ రంగు పులుముకునే పరిస్థితి ఉంది. గుర్తింపు సంఘం హోదా కోసం పోటీ, వివిధ సంఘాల బలాబలాలు, వాటి వెనుక ఉన్న రాజకీయ మద్దతు వంటి అంశాలు సంస్థలో ప్రభావం చూపుతున్నాయి.

రైతుల సమస్యలపైనా విమర్శలు

రాష్ట్రంలో రైతులకు నాణ్యమైన విద్యుత్ అందడం లేదని ఈటల ఆరోపించారు. విద్యుత్ సరఫరాలో సమస్యల కారణంగా వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు. రైతుల సమస్యలను రాజకీయ కోణంలో చూడకుండా పరిష్కరించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని సమస్యలను పరిష్కరించి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థ ఆర్థిక పరిస్థితి, కార్మికుల ప్రయోజనాలు, సంఘాల మధ్య ఆధిపత్య పోరు.. ఈ మూడు అంశాలు ప్రస్తుతం పరస్పరం ముడిపడి కనిపిస్తున్నాయి. బకాయిల వసూలు, లాభాల వాటా, కార్మికులకు ఇచ్చిన హామీల అమలు వంటి అంశాలపై ప్రభుత్వం, యాజమాన్యం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని కార్మిక వర్గాలు కోరుతున్నాయి.ఈటల రాజేందర్ పర్యటన సందర్భంగా రామగుండం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జూలపల్లి ప్రవీణ్‌రావు, మంగీలాల్, వొల్లాల సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ముసుకుల భాస్కర్‌రెడ్డి, బీజేపీ కార్మిక విభాగం పెద్దపల్లి జిల్లా కన్వీనర్ తడగొండ నరసయ్య, సీనియర్ నాయకుడు సులువ లక్ష్మీనర్సయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, 8 ఇంక్లైన్ కాలనీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్, అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుంటి సుభాష్, పాలకుర్తి మండల అధ్యక్షుడు మెరుగు నరేష్‌గౌడ్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సులువ పద్మ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు వెల్తూరి సరిత, జిల్లా కార్మిక విభాగం కోకన్వీనర్ ఎల్తూరి రాజయ్య, కొట్టే నరేష్, జక్కుల పద్మ, జక్కుల ప్రవీణ్, శిలారపు కళ్యాణ్, బియ్యాల మహేందర్, పాకాల నరసింహారెడ్డి, రాజేందర్, మీస వికాస్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాత స్తంభాలతో రహదారికి ఇరుకు

కనెక్షన్లు మార్చి వెంటనే తొలగించాలి
సోమవారం లోగా పూర్తి చేస్తామన్న ట్రాన్స్‌కో
యూజీడీ, సీసీ రోడ్డు పనుల పరిశీలన
ఇందిరమ్మ ఇళ్ల స్థలాన్ని పరిశీలించిన మేయర్

గోదావరిఖని,ప్రభాతవార్త: రహదారి విస్తరణ పనులు పూర్తయినా విద్యుత్ స్తంభాలు తొలగించకపోవడంతో రహదారి వెడల్పు పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావడం లేదు. కళ్యాణ్‌నగర్ నుంచి అడ్డగుంటపల్లికి వెళ్లే రహదారిపై పరిస్థితిని రామగుండం మేయర్ మహంకాళి స్వామి బుధవారం పరిశీలించారు. ట్రాన్స్‌కో అధికారులతో కలిసి రహదారిని పరిశీలించిన ఆయన పాత విద్యుత్ స్తంభాలను తొలగించే చర్యలు చేపట్టాలని ఆదేశం చారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ నేతృత్వంలో వాణిజ్య ప్రాంతాల్లో రహదారి విస్తరణ చేపట్టినప్పటికీ పాత స్తంభాలు రహదారికి అడ్డుగా ఉన్నాయని మేయర్ పేర్కొన్నారు. కొత్త స్తంభాలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నందున పాత స్తంభాలపై ఉన్న విద్యుత్ కనెక్షన్లను కొత్త స్తంభాలకు మార్చి, ఖాళీ అయిన వాటిని తొలగించాలని సూచించారు. దీంతో రహదారి మరింత అందు బాటులోకి వస్తుందని అన్నారు. సోమవారం నాటికి పాత స్తంభాల తొల గింపు పనులు పూర్తి చేస్తామని ట్రాన్స్‌కో ఏడీఈ గుండు శ్రీనివాస్, ఏఈ జమీల్ తెలిపారు.

రూ.12.50 లక్షలతో యూజీడీ....

50వ డివిజన్ గాంధీనగర్‌లో సింగరేణి ఆధ్వర్యంలో రూ.12.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను మేయర్ ప్రారంభించారు. ఈ ప్రాంతంలో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో నివసిస్తున్నందున మోలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సింగరేణి డిప్యూటీ ఎస్ఈ రాజు, సూపర్‌వైజర్ అశోక్‌కుమార్‌కు సూచించారు.



ఇళ్ల స్థలంపై సర్వే.....

46వ డివిజన్ సంజయ్‌నగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రతిపా దించిన ఖాళీ స్థలాన్ని తహసీల్దార్ రవీందర్‌తో కలిసి పరిశీలించారు. అక్కడ ఇప్పటికే ట్రాన్స్‌జెండర్లకు ఇళ్ల స్థలాలు కేటాయిం చినందున మిగిలిన స్థలాన్ని సర్వే చేసి, ఇందిరమ్మ ఇళ్లకు అనువుగా ప్లాటింగ్ చేసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ జారీ చేయాలని సూచించారు.47వ డివిజన్ సాధనానగర్‌లో నిర్మాణంలో ఉన్న యూజీడీ, సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై నగరపాలక సంస్థ ఈఈ శాంతిస్వరూప్, ఏఈ మీర్‌కు సూచనలు చేశారు.

అల్పాహార ఏర్పాట్లపై సమీక్ష....

అక్టోబరు 1 నుంచి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రారంభం కానున్న అల్పాహార పథకం ఏర్పాట్లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ మల్లేశంతో కలిసి మేయర్ పరిశీలించారు. విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు చేపట్టిన ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు గట్ల రమేష్, ధూళికట్ట సతీష్, చిదురాల నాగరాజు, ముస్తఫా, వడ్లూరి రవి, దాసరి సాంబమూర్తి, దారంగుల కుమార్, నాయకులు కందుల సతీష్, అయోధ్యాసింగ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు



పంటలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని బీజేపీ శ్రేణుల ధర్నా

మల్యాల, ప్రభాతవార్త; వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాలో కోతల విధించడం వల్ల రైతులు పంట చేతికి వచ్చే సమయంలో అనేక అవస్థలు పడుతున్నారని విద్యుత్ కోతలు నివారించి, రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని బుధవారం మల్యాల మండలం బిజెపి శ్రేణులు స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు, ముందే ఎల్నినో ప్రభావంతో సరైన వర్షాలు లేక బోరులు, వ్యవసాయ బావుల పై ఆధారపడ్డ రైతంగానికి విద్యుత్ కోతల వల్ల ఎన లేని నష్టం కలుగుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు, మండలంలో వరి పంట కీలక దశలో ఉన్నందున విద్యుత్ కోతలతో రైతులు నష్టపోకుండా, రైతులకు కోతలు లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు, కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులమల్లేశం, వేణు, వెంకటస్వామి, గొల్లపల్లి సర్పంచి గడ్డం మల్లేశం. తాజా మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్. మాజీ ఉపసర్పంచ్ నులుగొండ సురేష్. సామ మైపాల్ రెడ్డి. బీజేవైఎం మండల అధ్యక్షుడు పొన్నంటి గౌతమ్. ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సుంకపాక టైటాస్. సీనియర్ నాయకులు రాచర్ల రాములు. పోనగంటి రాఘవేంద్ర. సంకీర్త, బండారి రాజు. రమేష్. సాయికిరణ్. పరుశురాం లింగారెడ్డి. గడ్డం మల్లేశం. శంకర్. వెంకటేష్. వర్షిత్.పాల్గొన్నారు.



సీఎం సభకు మల్లారం జనసందోహం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామం నుంచి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు భారీగా సిరిసిల్లకు తరలివెళ్లారు. ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో గ్రామ ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, గ్రామస్తులు ప్రత్యేక బస్సుల్లో సభకు బయలు దేరారు.సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి ఆధ్వర్యంలో గ్రామం నుంచి భారీగా తరలివెళ్లిన ప్రజలు సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునకు స్పందించి మల్లారం గ్రామం నుంచి ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యువత సమిష్టిగా సభకు తరలివెళ్లినట్లు తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా సీఎం సభకు హాజరవుతున్నామని ఆమె పేర్కొన్నారు. గ్రామం నుంచి ప్రత్యేక బస్సుల్లో పెద్ద సంఖ్యలో తరలివెళ్లడంతో మల్లారం గ్రామంలో సందడి నెలకొంది.

అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల కొరడా

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై కమలాపూర్ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. బుధవారం ఎస్సై మధు తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఉప్పల్ గ్రామ శివారులో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను గుర్తించారు. విలాసాగర్ గ్రామానికి చెందిన కుక్కల గణేష్, ఎడ్దూరి సతీష్, గరిగంటి రాజేందర్, చిలుక అశోక్ లను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద ఉన్న ఇసుక లోడ్ తో కూడిన ట్రాక్టర్ ను సీజ్ చేసి, నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ నవీన్ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

మల్యాల, ప్రభాతవార్త; ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బుధవారం మల్యాల పోలీసులు మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ లు చేశారు. ఈ సందర్భంగా,మల్యాల ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని మల్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముందస్తుగా అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షులు జనగం శ్రీనివాస్, నాయకులు తాటిపాముల రాజేందర్, మిట్టపల్లి దశరథం, గడ్డం రాజేశం, కట్కూరి అరుణ్, చందు, మునుగురి రంజిత్, మాజీ ఎంపిటిసి చిన్న దుర్గయ్య, బాలె సంజీవ్, కొంక నరసయ్య, సంగ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ముందస్తు పరీక్షలతోనే వ్యాధుల నివారణ సాధ్యం

మల్యాల, ప్రభాతవార్త: ముందస్తు పరీక్షలతోనే వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని జిల్లా ఉపవైద్యాధికారి ఎన్, శ్రీనివాస్ అన్నారు. బుధవారం మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ఐవి, టీబీ, పలు రక్త పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందస్తు పరీక్షలతోనే వ్యాధుల గుర్తింపు, చికిత్స చేయడానికి వీలవుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, ఎక్స్ రే, బిపి, డయాబెటిస్ పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా, మొబైల్ ఎక్స్ రే ద్వారా 86 మందికి పరీక్షలు చేశారు, కార్యక్రమంలో పీహెచ్సీ ఇన్చార్జి వైద్యురాలు అనూష, సర్పంచ్ జయ, జిల్లా ఆశ నోడల్ అధికారి జ్యోతి, పర్యవేక్షకులు రాజమ్మ, రమణమ్మ, మహేందర్ పాల్గొన్నారు,

ఆర్నకొండలో పౌరహక్కుల దినోత్సవం

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో బుధవారం మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం సర్పంచ్ వడ్లూరి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ త్రిపాల్ సింగ్ పౌర హక్కుల దినోత్సవం పై వివరంగా గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలనాధికారి వెంకట్ రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపైన ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణం లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నశాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ రజిత, డీసీపీయూ కవితాదేవి, కే. షైలజ, (హబ్బు), ఎస్ కిరణ్(1098), పోలీస్ శాఖ నుండి కానిస్టేబుల్ అనిల్ హోమ్ గార్డ్ పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యం, కుటుంబం, సమాజంపై కలిగే దుష్పరిణామాలను వివరించారు. అలాగే (1098) వంటి సహాయ సేవల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అతిథులు పిలుపునిచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ గుండేటి వెంకటరమణ, అధ్యాపకులు స్వప్న, జగన్ , రాజేశం, రేఖ, మోనిక, వందన, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాంకర్ డ్రైవర్‌కు ఆరు నెలల జైలు శిక్ష, జరిమానా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త:

అజాగ్రత్తగా ట్యాంకర్ నడిపి ఫార్మసిస్ట్ మృతికి కారణమైన డ్రైవర్‌కు శిక్ష విధిస్తూ తీర్పు ట్యాంకర్ డ్రైవర్‌కు ఆరు నెలల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ గోదావరిఖని మొదటి అదనపు మున్షిఫ్ మేజిస్ట్రేట్ రామగిరి స్వాతిక బుధవారం తీర్పు వెలువరించారు. అజాగ్రత్తగా యాష్ ట్యాంకర్‌ను నడిపి గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రి ఫార్మసిస్ట్ ఎర్రంబోతు సుజనా (51) మృతికి కారణమైన కేసులో నిందితుడైన మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లా కామటి గ్రామానికి చెందిన ట్యాంకర్ డ్రైవర్ దావూద్ షేక్‌పై నేరం రుజువు కావడంతో ఆరు నెలల సాధారణ జైలు శిక్షతో పాటు 500 రూపాయల జరిమానా ఖరారు చేశారు. సుజనా 21022018 న తన జూపిటర్ మోపెడ్‌పై ఇంటికి వెళ్తున్న సమయంలో, రాజీవ్ రహదారిపై వెనుక నుంచి ట్యాంకర్ నడుపుతున్న దావూద్ షేక్ అజాగ్రత్తగా ఢీకొట్టడంతో తీవ్ర రక్తగాయాలతో మృతి చెందారు. రాహుల్ మండేల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎం.డి. కరీంబేగ్ కేసు నమోదు చేయగా, ఏ. ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో న్యాయస్థానంలో సాక్షులను ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించగా నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్షను ఖరారు చేశారు.

ఘనంగా సఫాయి మిత్ర సురక్ష ఏవం సమ్మాన్ శివిర్

పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ

కార్మికుల రక్షణే ధ్యేయంగా పిపిఈ కిట్ల అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా సాగుతున్న ఖిస్వచ్ఛతా హి సేవా 2026ఖి కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల కొరకు ప్రత్యేకంగా ఖిసఫాయి మిత్ర సురక్ష ఏవం సమ్మాన్ శివిర్ఖి (ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం) నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత, మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర లు ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో పట్టణ పారిశుద్ధ్య కార్మికులకు (సఫాయి మిత్రలకు) నిపుణులైన వైద్య బృందం చేత పూర్తి స్థాయి ఆరోగ్య పరీక్షలు (హెల్త్ చెకప్) నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం కార్మికుల విధి నిర్వహణలో భద్రత రక్షణ కొరకు మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత, కమిషనర్ వి



రాఘవేంద్ర, వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్, పలు వార్డు కౌన్సిలర్ల చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులందరికీ పిపిఇ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం, రక్షణే ధ్యేయంగా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మికులు విధులు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా రక్షణ కిట్లను ధరించాలని, ఆరోగ్య విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కమిషనర్ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు ఈ వైద్య శిబిరాన్ని, రక్షణ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కౌన్సిల్ సాధారణ సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయం సమావేశ మందిరంలో కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. సమావేశంలో పొందుపరచిన 16అంశాలలో 15 అంశా లను మాత్రమే కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ప్రస్తుత వర్షాకాల దృష్ట్యా అన్ని వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేయాలని, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని, రాబోయే బతుకమ్మ, దసరా పండగ లకు పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసు కోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఈసమావేశంలో మున్సి పల్ కమిషనర్ వి. రాఘవేంద్ర, వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ షాహిద్, కౌన్సిల్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు, డిప్యూటీ డిఈఈ, మేనేజర్, టీపీవో, ఏఈ, జేఏఓ,ఆర్ఓ,ఎస్పై, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని వార్డులకు సమాన నిధులు కేటాయించాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ లో జరిగిన సాధారణ సమావేశంలో చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ను అభివృద్ధి పనులకు కౌన్సిలర్లు అందరి వార్డులో నిధులు కేటాయించాలని బిజెపి కౌన్సిలర్ ఇందూరు తిరుమల వాసు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు బతుకమ్మ దసరాకు మున్సిపల్ పరంగా ఎటువంటి పొరపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైతే సీసీ రోడ్లు శిథిలావస్థలో ఉన్న వాటికి ప్యాచ్ వర్క్ చేయించాలన్నారు. అవసరమగు శివారు వార్డులలో మొరం పోయించాలని, రాబోవు వేసవికి ఇప్పుడే ఏర్పాట్లు చేసుకోవాలని తాళ్లచెరువు నింపాలని రాబోవు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, మిషన్ భగీరథ వాటర్ సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకుండా కేవలము చైర్పర్సన్ మున్సిపల్ కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులు, తమకు కమిషన్లు వచ్చే వాటికే నిధులు విడుదల చేస్తున్నారన్నారు. వృధా ఖర్చులు చేయకుండా వార్డులలో అభివృద్ధి పనులు చేయాలని కోరామన్నారు.

ముందస్తు అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ నాయకులు

మేడిపల్లి/ భీమారం , ప్రభాతవార్త :



సిరిసిల్లలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో మేడిపల్లి పోలీసులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడాన్ని ఉమ్మడి మేడిపల్లి బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. ముందస్తు అరెస్టుల పేరుతో తమ స్వేచ్ఛకు భంగం కలిగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు. అరెస్టయిన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాజకీయ కార్యక్రమాల నేపథ్యంలో ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగోజీపేట సర్పంచ్ అజీత్‌రావు, రాజలింగంపేట సర్పంచ్ చారి, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ సంపత్, సీనియర్ కార్యకర్త మెన్నేని ప్రభురావు, చెరుకూరి శ్రీనివాస్, యాగండ్ల మల్లేష్‌గౌడ్, చెట్టే గంగామల్లయ్య, ఎంబారి రాము, తుమ్మనపల్లి సతీష్‌కుమార్, రాజలింగంపేట శ్యామ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా నేమురి భూమయ్య

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణానికి చెందిన నేమురి భూమయ్యను కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజేంగి నందయ్య నియామక పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం గత కొన్ని సంవత్సరాలుగా నేమురి భూమయ్య అందించిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్ప గించినట్లు తెలిపారు. గతంలో ఆయన కోరుట్ల మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా వివిధ బాధ్యతలు నిర్వహించారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా తాజాగా జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణ రావు,తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు జువ్వాడి శేఖర్ రావు,కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌లకు నేమురి భూమయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కోరుట్ల వార్త



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన లిటిల్ జీనియస్ విద్యార్థి



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : కోరుట్లలో జరుగుతున్న ఎస్జి ఎఫ్ పోటీలలో నిన్న జిల్లా స్థాయి సెలక్షన్ పోటీలలో ఆటియా పాటియా గేమ్ లో ప్రథమ స్థానంలో నిలిచి కోరుట్ల పట్టణానికి చెందిన లిటిల్ జీనియస్ హైస్కూల్ విద్యార్థి కిరణ్ కుమార్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. జగిత్యాల పట్టణంలో జరిగిన వాలీబాల్ పోటీలో కూడా ప్రథమస్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన జట్టులో కూడా కిరణ్ కుమార్ వున్నాడని, ఈ రెండు విజయాలు సాధించిన కిరణ్ కుమార్ ను పాఠశాల కరస్పాండెంట్ బండి మహాదేవ్ అభినందించారు. చదువుతో పాటు క్రీడలలో కూడా విద్యార్థులు రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద ,ప్రీప్రైమరీ ప్రిన్సిపాల్ కటుకం సంధ్యారాణి, పాఠశాల డైరెక్టర్ కొత్త రాజు , వ్యాయామ ఉపాధ్యాయులు సంగ మహేష్,అనసూర్య పాల్గొన్నారు.

రేణి ఆసుపత్రిలో రక్తదాన శిబిరం



కోరుట్ల, ప్రభాతవార్త : సేవ సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోదీ ప్రజాజీవితంలో 13 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 12 సంవత్సరాలు ప్రధాన మంత్రిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జగిత్యాల జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఇట్టేడి రాజు ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని కోరుట్ల పట్టణంలో రేణి హాస్పిటల్లో బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 50 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు యాదగిరి బాబు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ అనూప్ రావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, పార్లమెంట్ కన్వీనర్ సదాశివ్, కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మి నారాయణ, మెట్పల్లి పట్టణ అధ్యక్షులు దోనికెల నవీన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఆవునూరి రాజు, పందిరి నాగరాజు, కోరుట్ల పట్టణ బీజేవైఎం అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, బీజేవైఎం, బీజేపీ మండల, పట్టణ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

గన్ పార్క్ నిరసనలో జిల్లా తెలంగాణ ఉద్యమ కళాకారులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం మేనిఫెస్టోలో కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు 1000 ఇస్తామని చేర్చడం . పట్ల కాలయాపన చేయడంతో జిల్లాలోని మలిదశ ఉద్యమ నిరుద్యోగ కళాకారులంతా రవీంద్ర భారతి ముట్టడి. లో భాగంగా గన్ పార్క్ వద్ద పాటలతో నిరసన తెలుపడం జరిగింది. పోలీసులు వచ్చి ఆపాలని ప్రయత్నించిన ఉద్యోగం విషయంలో ఎలాంటి స్పష్టత లేనిది ఇక్కడి నుండి కదిలేది లేదని కళాకారులంతా తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లాలోని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల జిల్లా అధ్యక్షులు భూక్య గంగాధర్ నాయక్ తో పాటు జిల్లా కళాకారులు ఓరగంటి రాకేష్ ఈదునూరి రాకేష్ ప్రవంతి స్వామి నారాయణ తదితరులు పాల్గొన్నారు. గంగాధర్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగాల విషయంలో స్పష్టత రానియెడల జిల్లాలో కూడా నిరసన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు..

ఈటల వస్తున్నా..

కార్యకర్తలకు తెలియదా..?

గోదావరిఖని బీజేపీలో సమన్వయంపై చర్చ..

సీనియర్లకు సమాచారం అందడంపై అసంతృప్తి

సమన్వయం లేకుంటే సంస్థాగతంగా నష్టమేనంటున్న నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త: నాయకుడు-కార్యకర్త మధ్య దూరం పెరుగుతోందా? పార్టీ కార్యక్రమాలకు సీనియర్ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలకు సమాచారం సక్రమంగా చేరుతోందా? గోదావరిఖని బీజేపీలో ప్రస్తుతం ఈ ప్రశ్నలే చర్చనీయాంశంగా మారాయి. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ గోదావరిఖని ప్రాంతానికి వచ్చిన సందర్భాల్లో పార్టీకి చెందిన కొందరు సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ముందస్తు సమాచారం అందడం లేదన్న అభిప్రాయాలు కొందరు శ్రేణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఈటల రాజేందర్ మల్కాజిగిరి నుంచి బీజేపీ ఎంపీగా కొనసాగుతున్నారు. పార్టీ కార్యక్రమం అంటే కేవలం కొద్దిమంది వ్యక్తుల సమన్వయంతో పూర్తయ్యే వ్యవహారం కాదని, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పనిచేసే ప్రతి కార్యకర్తకు భాగస్వామ్యం ఉండాలన్న వాదన వినిపిస్తోంది. ముఖ్యంగా పార్టీ కోసం చాలాకాలంగా పనిచేస్తున్న సీనియర్లకు కార్యక్రమాల సమాచారం చివరి నిమిషంలో అందడం లేదా తెలియకుండానే కార్యక్రమాలు ముగియడం వంటి పరిస్థితులు ఉంటే కార్యకర్తల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని కొందరు పేర్కొంటున్నారు.

కార్యకర్తల వద్దకే నాయకత్వం..

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాలకు చెందిన కార్యకర్తల ఇళ్లకు సీనియర్ నాయకులు వెళ్లడం ద్వారా పార్టీకి క్షేత్రస్థాయిలో ఉన్న బలం మరింత స్పష్టమవుతుందని శ్రేణులు చెబుతున్నాయి. నాయకులు కార్యకర్తల ను కలవడం కేవలం ఆతిథ్యం స్వీకరించే కార్యక్రమంగా కాకుండా వారి సమస్య లు, స్థానిక పరిస్థితులు తెలు సుకునే వేదికగా ఉండాలని కోరుతున్నారు.



వ్యక్తుల చుట్టూ కార్యక్రమాలా?....

పార్టీ కార్యక్రమాలు వ్యక్తిగత పరిచయాలు, పరిమిత వర్గాల సమన్వయానికే పరిమితమైతే సంస్థాగత వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉందన్న అభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఎవరైనా వ్యక్తిగత ప్రయోజనాల కోసం నాయకత్వాన్ని కార్యకర్తలకు దూరం చేస్తున్నారన్న ఆరోపణలకు సంబంధించి ఆధారాలు బహిరంగంగా లేవు. అందువల్ల ఈ అంశాన్ని ఆరోపణలుగా మాత్రమే చూడాల్సి ఉంటుందని పార్టీ వర్గాల్లోని మరో అభిప్రాయం.

సమన్వయమే కీలకం....

రాజకీయ పార్టీకి కార్యకర్తలే క్షేత్రస్థాయి బలం. ముఖ్య నాయకులు పర్యటిం చే సమయంలో స్థానిక అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలకు ముందుగానే సమాచారం ఇవ్వడం, కార్యక్రమాల్లో వారికి అవకాశం కల్పించడం ద్వారా సమన్వయం మెరుగుపడుతుందని శ్రేణులు అంటున్నాయి.గోదావరిఖని ప్రాంతంలో ఈటల రాజేందర్ పర్యటనలు పార్టీ విస్తరణకు ఉపయోగపడాలంటే స్థానిక కార్యకర్తలతో ప్రత్యక్ష సంబంధం పెంచాల్సి న అవసరం ఉందన్న చర్చ జరుగుతోంది. కార్యక్రమాల నిర్వహ ణపై వస్తున్న అసంతృప్తిని పార్టీ నాయకత్వం ఎలా పరిగణనలోకి తీసుకుం టుందన్నది చూడాల్సి ఉంది.నాయకుడు-కార్యకర్త మధ్య దూరం పెరగకుం డా.. పార్టీ కార్యక్రమాల్లో ప్రతి స్థాయి నాయకుడికి భాగస్వామ్యం కల్పించ డమే ఇప్పుడు స్థానిక శ్రేణులు కోరుతున్న ప్రధాన అంశంగా కనిపిస్తోంది.

గొర్రెలు, మేకల బీమా పథకం చారిత్రాత్మకం

పశుపోషకులకు ఆర్థిక భద్రత కల్పించే నిర్ణయం

యాదవ,కురుమ సంఘాల నాయకులు

జూలపల్లి,ప్రభాతవార్త: గొర్రెలు, మేకల పెంపకందారులకు ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన బీమా పథకం చారిత్రాత్మక నిర్ణయమని యాదవ, కురుమ సంఘాల నాయకులు పేర్కొన్నారు.పశుపోషకుల జీవనోపాధికి భరోసా కల్పించేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గొర్రెలు, మేకల పెంపకందారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం ఆవరణలో యాదవ, కురుమ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,పశుసంవర్ధక సంక్షేమ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి తమ కృతజ్ఞతలు తెలిపారు.అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మారం తిరుపతి యాదవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంఘం నాయకులు తెలిపారు.ప్రభుత్వం ప్రతిపాదించిన బీమా పథకం అమల్లోకి వస్తే గొర్రెలు, మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశుపోషకులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ గొర్రెలు, మేకలను పెం చుతున్నారని తెలిపారు.అనారోగ్యం,ప్రమాదాలు,ఇతర సహజ కారణాలతో జీవాలు మృతి చెందినప్పుడు పెంపకందారులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ఇలాంటి సమయంలో బీమా రక్షణ అందించడం ద్వారా కుటుంబాలకు ఆర్థిక నష్టం కొంతవరకు భర్తీ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం ప్రతిపాదించిన విధానం ప్రకారం ఒక్కో గొర్రె లేదా మేక కు రూ.3 వేల వరకు బీమా రక్షణ కల్పించడంతో పాటు, ఒక్కో జీవికి రూ.88 ప్రీమియంలో పెంపకందారుడు కేవలం రూ.13 మాత్రమే చెల్లించాల్సి ఉండగా,మిగిలిన రూ.75ను ప్రభుత్వమే భరించేలా పథకాన్ని రూపొందిస్తున్నట్లు నాయకులు వివరించారు.పశుపోషకులపై ప్రీమియం భారం తగ్గిస్తూ ప్రభుత్వమే అధిక భాగాన్ని భరించడం అభినందనీయమని అన్నారు.గొర్రెలు,మేకల పెంపకాన్ని జీవనోపాధిగా కొనసాగిస్తున్న కుటుంబాలకు ఈ పథకం ఆర్థిక భద్రత కల్పించడంతోపాటు, పశుపోషణను మరింత ప్రోత్సహించే అవకాశం ఉంటుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల చిన్న, సన్నకారు పశుపోషకులకు కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పశుపోషకుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హులైన ప్రతి గొర్రెలు, మేకల పెంపకందారుడికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్‌లో పశుపోషకులకు మరిన్ని సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయ కార్యక్రమాలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావులకు యాదవ,కురుమ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం గ్రామ అధ్యక్షులు కొమ్మ ఐలయ్య,కురుమ గొల్ల సంఘం నాయకుడు పెద్దెళ్ల ఐలయ్య,అఖిలభారత జూలపల్లి మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి కొమ్మ రాజేశం యాదవ్,యూత్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ యాదవ్,యాదవ సంఘం నాయకులు,మారం రాకేష్,గొట్టమిట్ట లచ్చయ్య, కత్తెర్లకొమురయ్య,కంబాల రాజమల్లు, సంఘాల నాయకులు, గొర్రెల కాపరులు, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ

సిబ్బందికి వైద్య పరీక్షలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలోని గ్రామపంచాయతీ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి,ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి ,పారిశుధ్యం,ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాల్లో కీలకంగా పనిచేస్తున్నారని అన్నారు.ప్రజలకు సేవలందించే సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి న అవసరం ఉందని తెలిపారు.ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది చేస్తున్న కృషిని సర్పంచ్ అభినందించారు.ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స పొందడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దావు సంపత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి సతీష్, ఎంఎల్‌హెచ్‌పీ అంజలి, ఏఎన్‌ఎం శారద,ఆశా వర్కర్లు శారద తదితరులు పాల్గొన్నారు.ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో వైద్య సిబ్బంది సహకరించారు.



నేడు వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 10 గంటలకు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. వయోవృద్ధుల సంక్షేమం, వారి హక్కులు, గౌరవప్రదమైన జీవనం పట్ల సమాజంలో అవగాహన కల్పించే ముఖ్య ఉద్దేశంతో ఈ వేడుకలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని వయోవృద్ధులంతా నిశ్చయించిన సమయానికి కార్యక్రమానికి చేరుకుని, పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను అందరి సహకారంతో విజయవంతం చేయాలని, జిల్లాలోని వయోవృద్ధులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.



మృతుల కుటుంబాలకు నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ చేయూత

జూలపల్లి,ప్రభాతవార్త: ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది.ఇందులో భాగంగా ఇటీవల మృతి చెందిన తమ్మనవేణి మల్లయ్య, సుంకనపల్లి శంకరయ్య, మల్లెత్తుల రాజమ్మ కుటుంబాలను ఫౌండేషన్ తరఫున ఆదుకున్నారు.జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన తమ్మనవేణి మల్లయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ తరఫున 25 కిలోల బియ్యం అందజేశారు.అలాగే మల్లెత్తుల రాజమ్మ కుటుంబానికి కూడా 25 కిలోల బియ్యం అందించారు. సుంకనపల్లి శంకరయ్య కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు రూ.5,000/ నగదు సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,వార్డు సభ్యులు,గ్రామ ప్రజల సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.మృతుల కుటుంబాలను పరామర్శించి,వారి పరిస్థితులను అడిగి తెలుసుకుని,తమవంతు సహాయాన్ని అందించారు.కష్ట సమయంలో తమ కుటుంబాలకు అండగా నిలిచి నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందించడం పట్ల మృతుల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.సేవా కార్యక్రమాలకు ముందుకు వస్తున్న నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ చైర్మన్ నాంపల్లి స్వామి కి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు చేయూత అందించడం,అవసరమైన సమయంలో అండగా నిలవడం ఫౌండేషన్ లక్ష్యమని ఈ సందర్భంగా గ్రామస్తులు పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

సీఎం రేవంత్ రెడ్డికి రాజన్న ప్రసాదం అందజేత

వేములవాడ ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ శ్రీ హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానం తరఫున సీఎంకు ప్రత్యేకంగా రాజన్న ప్రసాదం అందజేశారు. ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివారి శేషవస్త్రాన్ని సమర్పించి ముఖ్యమంత్రికి వేద ఆశీర్వచనాలు అందించారు.అనంతరం ఈవో రమాదేవి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ రాజరాజేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులు వివరించినట్లు తెలిపారు.



కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖుతుబోద్దీన్ పాషా నియామకం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెట్‌పల్లి పట్టణానికి చెందిన మైనారిటీ నాయకుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజెంగి నందయ్య బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు కుతుబుద్దిన్ కు నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ.. వార్డు స్థాయి నుంచి తనను గుర్తించి జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీను మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమన్నారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో



రుత్త నారాయణ, కొమ్ముల చిన్నారెడ్డి, రోడ్డ రాజు, నల్లూరి సాగర్, ఇప్పపల్లి గణేష్, కల్లెడ గంగాధర్, ఏలేటి వినోద్‌రెడ్డి, బైండ్ల శ్రీకాంత్, గూడ సోల్ల ముత్యం రెడ్డి, గోపిడి నరేష్, కళ్లెం శ్రీను, ఎట్టం మల్లేష్, సమీర్ సర్కార్

ప్రభుత్వ ఉద్యోగి పసుల రాములు..పదవీ విరమణ సన్మానం

...తిమ్మాపూర్, ప్రభాత వార్త :

సుదీర్ఘకాలం అంకితభావంతో 40 సంవత్సరాలు సేవలం దించిన ప్రభుత్వ ఉద్యోగి పసుల రాములు ఉద్యోగ విరమణ సన్మాన కార్య క్రమంలో ఘనంగా వీడ్కోలు పలికిన అధికారులు,సిబ్బం ది.ప్రభుత్వ ఇరిగేషన్ శాఖ క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పసుల రాములు ఎం.ఎం 40 సంవత్సరాలు)సుదీర్ఘ కాలం ఎం సేవలందించి, ఉద్యోగ విరమణ పొందిన పసుల రాములులక్ష్మి మ్మ దంపతులను ఘనంగా సన్మానించిన అధికారులు. కరీంనగర్ జిల్లా తిమ్మా పూర్ మండలం ఎల్ఎండి కాలనీ లోని ఇరిగేషన్ శాఖ క్వాలిటీ కంట్రోల్ కార్యా యంలో ఎం.ఎంగా విధులు నిర్వహిస్తున్న పసుల రాములు బుధవారం ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా క్వాలిటీ కంట్రోల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వ హించిన ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా సూపర్డెంట్ ఇంజ నీర్లు రమేష్(క్వాలిటీ కం ట్రోల్),మిట్టపల్లి రమేష్ (సర్కిల్ 2),ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.హెచ్ శ్రీనివాస్, డి.ఈలు రామకృష్ణ,సత్యనా రాయణ,ఇతర పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందుతున్న పసుల రాములులక్ష్మి మ్మ దంపతులను పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్క రించి,జ్ఞాపికలు,బహుమతు లు అందజేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ... ప్రతి ఉద్యోగికి ఉద్యోగరీత్యా రిటైర్మెంట్ అనేది తప్పనిసరి, కానీ ఉద్యోగి తన విధుల్లో చేసిన



కృషి మంచి పనులు శాశ్వతంగా నిలిచి ఉంటాయ ని అన్నారు. పసుల రాము లు 4న్న సంవత్సరాల సుదీ ర్ఘకాలం ఉద్యోగ బాధ్యత లను అంకిత భావంతో సేవ లందించాడని కొనియాడారు. పసుల రాములు సేవలకు గౌరవం..పదవీ విరమణ సన్మానం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఇ లు రమేష్(క్వాలిటీ కం ట్రోల్), మిట్టపల్లి రమేష్(సర్కిల్ 2),ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.హెచ్ శ్రీనివాస్, డి.ఈలు రామకృష్ణ,సత్యనా రాయణ,అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు,సిబ్బం ది,పసుల రాములు కుటుం బ సభ్యులు,బంధువులు, స్నేహితులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంకుడు గుంత, ఫాంపండ్ నిర్మించుకోవాలి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రం లోని ఉదయలక్ష్మి మ్మ మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం నిర్వహించిన వీ ఓ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంకు డీఆర్డీఓ గీత హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘంలో లేని ప్రతి ఒక్క మహిళను సంఘంలో చేర్పించాలని, సంఘంలో ఉన్న ప్రతి ఒక్క సభ్యురాలు ఈకేవైసీ చేసుకోవాలని వీ ఓ సొంత భవనాలు నిర్మించుకోవాలని, అప్పుల రికవరీ వంద శాతం ఉండాలని చెప్పడం జరిగింది.ప్రతి ఒక్క మహిళ ఇంకుడుగుంతతో బాటు ఫాంఫండ్ కూడా నిర్మించుకోవాలని సూచించారు. అలాగే సొంత పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు నిర్వహించుకుని ప్రతి ఒక్క మహిళ ఇంటి లోపల 2 నుంచి 3 రకాల ఆదాయాలు వచ్చే విధంగా ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీపీఎం కరుణాకర్, ఏపీఎం రజిత, ఎం ఎస్ అధ్యక్షురాలు కక్కర్ల శోభారాణి, సీసీ లు సత్యనారాయణ,



రవిందర్, రమేష్, రంజిత్ అన్ని గ్రామైఖ్య సంఘాల వీ ఓ అధ్యక్షులు, మండల సమాఖ్య సిబ్బంది శైలజ, శివకృష్ణ, లక్ష్మణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంగన్వాడీ ఆధ్వర్యంలో పోషణ మాసం అవగాహన

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామపంచాయతీ పరిధిలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రం, గ్రామపంచాయతీలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా మహిళలకు, గ్రామస్తులకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సూపర్‌వైజర్ ఇస్రత్ సుల్తానా, మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత పాల్గొని మహిళలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళలు ప్రతిరోజూ సమతుల్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు తదితర పోషకాహార పదార్థాలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం ద్వారా మహిళలు, కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో



వార్డు సభ్యులు గ్రామస్తులు, డాక్టర్ గిరిజ, అంగన్వాడి టీచర్ మాధవి, ఏఎన్ఎం స్వాతి ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



సమాజంలో అందరూ సమానమే

మల్లాపూర్ ప్రభాతవార్త

:పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రజలకు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్ ఐ అశోక్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి ప్రాథమిక హక్కులను కల్పించిందని తెలిపారు.కులం, మతం, లింగం, ప్రాంతం వంటి భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమాన హక్కులు పొందేలా రాజ్యాంగం రక్షణ కల్పిస్తుందని వివరించారు. తమ హక్కులకు భంగం కలిగినప్పుడు చట్టపరమైన మార్గాల్లో న్యాయం పొందే అవకాశం ప్రతి పౌరుడికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్, ఉప సర్పంచ్ బేటి జగన్, వార్డు సభ్యులు, ఉడుగుల శేఖర్,పొడల నరేష్, ఒల్లెపు పోసలు, ద్యావతి ముత్యం,, వి గంగాధర్, ఆర్మూర్ శ్రీనివాస్, గుర్రపు నర్సయ్య,వి. గంగరాజం,గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

గుంతలమయంగా మారిన సీసీ రోడ్లు బాగుచేయాలి

సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి

మల్లాపూర్ ప్రభాతవార్త

:మల్లాపూర్ మండల కేంద్రం లో భరత మాత కూడలి నుండి మందాటి



మీదుగా సోమేశ్వర స్వామి కమాన్ వరకు ఎన్నో ఏళ్ల క్రితం వేసిన సీ.సీ రోడ్డు గుంతలమయం గా మారడం తో నరకప్రాయంగా ప్రయాణం అయ్యింది అని మల్లాపూర్ గ్రామం కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి వాపోయారు.ప్రయాణికులకు రాత్రి వేళల్లో ఈ గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు కిందపడి తీవ్రంగా గాయపడుతున్నారు. నడుము నొప్పి వస్తుంది.చిన్నపాటి వర్షం పడినా గుంతల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. దీనివల్ల కాలినడకన వెళ్లేవారు, పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, తక్షణమే ఈ గుంతల సీసీ రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు అయినా చేపట్టాలని అన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు.. వ్యక్తి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండలంలోని చెంజర్ల గ్రామంలోని ఎన్ హెచ్ 563 రహదారిపై ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి కారు ఢీకొన్న సంఘటనలో గొల్లెల మొండయ్య (55) అనే వ్యక్తి మృతి చెందినట్లు బుధవారం తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన గొల్లెన మొండయ్య తన ద్విచక్ర వాహనంపై వరంగల్ వైపు వెళ్తుండగా వెనక నుండి కారు ఢీకొనడంతో మొండయ్యకు తీవ్ర గాయాలై అక్కడే మృతి చెందాడు. మానకొండూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించి, మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు. అతివేగంతో నిరక్ష్యంగా డ్రైవింగ్ చేసిన సోమన్ పల్లి కి చెందిన డ్రైవర్ మెరుగు ప్రవీణ్ పై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు

రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల రైతులకు వ్యవసాయానికి విద్యుత్ కోతలు విధించడాన్ని నిరసిస్తూ బీజేపీ ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎన్పీడీసీఎల్ సహాయ ఇంజినీర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్ మాట్లాడుతూ తక్కువ వర్షపాతం, ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వరి పంట పొట్ట దశలో ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్



అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు బత్తిని సాయిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్, ఉపాధ్యక్షుడు చింతలపల్లి తిరుపతిరెడ్డి, కార్యదర్శి బొల్లం రామ్‌సాగర్, కోశాధికారి పిల్లి గోపాల్, గడ్డం కొండల్‌రెడ్డి, గజగోని శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

భూపాలపల్లి జిల్లాలో సబ్‌స్టేషన్ల స్థలాలు, విద్యుత్ మౌలిక వసతుల పనుల క్షేత్రస్థాయి పరిశీలన



భూపాలపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

విద్యుత్ రంగానికి సంబంధించి భద్రతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, సిబ్బంది ఎట్టిపరిస్థితుల్లోనూ భద్రతా నిబంధనలు విస్మరించకూడదని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం భూపాలపల్లి సర్కిల్ పరిధిలో ఆయన విస్తృతంగా పర్యటించి, సబ్‌స్టేషన్ల నిర్మాణ స్థలాలను , పలు విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

భవిష్యత్తులో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను తట్టుకునేలా విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త సబ్‌స్టేషన్ల ప్రతిపాదించినట్లు సీఎండీ తెలిపారు. ములుగు ఘణపూర్‌లోని గాంధీనగర్, అలాగే భూపాలపల్లి పరిధిలోని మంజూర్‌నగర్‌లలో నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణానికి గుర్తించిన స్థలాలను ఆయన స్వయంగా పరిశీలించారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పనులను ప్రణాళికాబద్ధంగా త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

భూపాలపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను సందర్శించిన ఆయన, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందితో మాట్లాడి స్థానిక సమస్యలు, విద్యుత్ సరఫరా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సబ్‌స్టేషన్లలో పనిచేసే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా ఖిలైన్ క్లియర్ఖి యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని, ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైతే అప్రమత్తంగా వ్యవహరించి విద్యుత్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

విద్యుత్ అంతరాయాలను నివారించేందుకు భూపాలపల్లి నుంచి నందిగామ వరకు చేపడుతున్న కవర్డ్ కండక్టర్ ఏర్పాటు పనుల పురోగతిని సీఎండీ సమీక్షి ంచారు. ఈ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం భీమ్ ఘన్‌పూర్ 220/132 కేవీ సబ్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆయన, అక్కడి నీటిపారుదల అవసరాలకు సంబంధించి లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులతో చర్చలు జరిపారు. సాగునీటి ప్రాజెక్టులకు అంతరాయం లేకుండా విద్యుత్ అందించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సీఎండీ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో భూపాలపల్లి ఎస్ఈ సదానందం, డి.ఈ. పాపి రెడ్డి, డి.ఈ. (టెక్నికల్) జగదీశ్ బాబు, ఈఈ (సివిల్) వెంకట్రామ్ తదితర విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రోడ్లపైనే వైన్స్ పార్కింగ్.. ప్రమాదాలకు ఆహ్వానం!



నిబంధనలుగాలికొదిలేసిన వైన్స్‌పై కొరడా దులపాలి..
ఎక్సైజ్ అధికారుల మౌనమేల ?

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండలో వైన్స్ నిర్వహణ తీరుపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.



పార్కింగ్‌కు సరైన స్థలం లేకపోయినా మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చే వాహనాలను రోడ్లపైనే నిలిపివేస్తుండటంతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రోడ్డు పక్కనే వరుసగా వాహనాలు



నిలవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొంటున్నాయి.

అధికారులు చూసీ చూడనట్టేనా?

వైన్స్ వద్ద పార్కింగ్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నా ఎక్సైజ్ అధికారులు, సంబంధిత శాఖల పర్యవేక్షణ ఎక్కడన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నిబంధనల అమలు, ప్రజల భద్రతపై అధికారులు దృష్టి పెట్టకపోవడం వల్లే పరిస్థితి ఈ స్థాయికి చేరిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రమాదం జరిగాకే మేల్కొంటారా?

ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. పార్కింగ్ సదుపాయాలు, రహదారి భద్రత, ట్రాఫిక్‌కు కలుగుతున్న ఇబ్బందులపై వైన్స్‌ను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. హనుమకొండలో రోడ్లను పార్కింగ్ స్థలాలుగా మార్చే వైన్స్‌పై ఎక్సైజ్ శాఖ ఇకనైనా కొరడా దులిపిస్తుందా? లేక ప్రమాదం జరిగే వరకు మొద్దునిద్రలోనే కొనసాగుతుందా? అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

సిరిసిల్ల వార్త





ముఖ్యమంత్రి సభకు భారీగా తరలిన జనం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచనల మేరకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు బుధవారం సిరిసిల్లలో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభకు భారీగా తరలివెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక వాహనాల్లో సిరిసిల్లకు బయలుదేరారు. ముఖ్యమంత్రి సభకు ప్రజలను తరలించేందుకు స్థానిక నాయకులు ఏర్పాట్లు చేశారు. గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో మండలంలో సందడి నెలకొంది. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు మేరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించి సభకు తరలివెళ్లారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సిరిసిల్లలో నిర్వహించిన సభ విజయవంతం కావాలని కాంగ్రెస్ శ్రేణులు ఆకాంక్షించారు.

నిరుపేద కుటుంబానికి వి.బి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని దాచారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి వి.బి.ఆర్ ఫౌండేషన్ బుధవారం అండగా నిలిచింది. కరిక వేణిరాజు భార్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న వి.బి.ఆర్ ఫౌండేషన్ వ్యవసాపకుడు వాడే భాస్కర్‌రెడ్డి స్పందించారు. కుటుంబంలోని పిల్లల అవసరాల కోసం రూ. 50 వేల నగదును వారి పోస్ట్ ఆఫీస్ ఖాతాలో జమ చేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా నిలిచిన భాస్కర్‌రెడ్డికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వి.బి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు వాడే దేవారెడ్డి, ఉపసర్పంచ్ అనిత విక్రమ్, మాజీ సర్పంచ్ గజ్జెల సత్తయ్య, వార్డు సభ్యులు గజ్జెల దేవరాజ్, బర్ల శేఖర్, మారవేని రాజు అలియాస్ శ్రీశైలం, గజ్జెల దేవయ్య, పొన్నం శేఖర్, కట్కూరి నర్సింహులు, ఫౌండేషన్ సభ్యుడు అమర్ పాల్గొన్నారు.

సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం..

తంగళ్ళపల్లి ప్రభాతవార్త



సిరిసిల్ల పర్యటనకు విచ్చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి సిరిసిల్ల కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ లతో కలిసి కాంగ్రెస్ నాయకులు సత్తు శ్రీనివాస రెడ్డి ఘన స్వాగతం పలికారు. సీఎం ను శాలువాతో సత్కరించి ఆత్మీయంగా కాంగ్రెస్ శ్రేణులు ఆహ్వానించారు.

నిత్యం ప్రజల మధ్యలోనే.. పరామర్శలతో బాధితులకు కొండంత ధైర్యం

ప్రజాసేవే పరమావధిగా..
ప్రజల కష్టాల్లో తోడై నిలుస్తున్న నాయకుడు.!
విషాదంలో ఉన్న కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి, తీళ్ళీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి.



బీర్పూర్ ప్రభాత వార్త : అధికారంలో ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, వారి సుఖదుఃఖాల్లో భాగస్వామ్యమవుతూ, కష్టాల్లో ఉన్నవారికి కొండంత అభయమిచ్చే నాయకుడిగా బి.ఆర్.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. బీర్పూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను జీవన్ రెడ్డి మరియు మండల బి.ఆర్.ఎస్ నాయకులు నేరుగా వెళ్లి పరామర్శించి, ధైర్యాన్ని నింపారు.బీర్పూర్ మండలం తాళ్ల దర్మారం గ్రామానికి చెందిన మర్నావేణి మైసయ్య ఇటీవల మరణించడంతో వారి నివాసానికి వెళ్లిన జీవన్ రెడ్డి, మైసయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. అలాగే, అదే గ్రామానికి చెందిన ఎదుల వెంకటి ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి , వారి కుటుంబ సభ్యులను కలిసి గాఢ సానుభూతిని తెలిపారు. హఠాన్మరణం చెందిన వెంకటి కుటుంబా నికి తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కమ్మునూర్ గ్రామానికి6 చెందిన పుదరి సత్తయ్య మాతృమూర్తి మరణించగా, వారి స్వగృహానికి వెళ్లి జీవన్ రెడ్డి సత్తయ్య ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాతృవియోగం తీరని లోటని, ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తక్షణమే స్పందిస్తూ, నిత్యం నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పరితపించే జీవన్ రెడ్డి తీరుపై ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాటి నుండి నేటి వరకు ప్రజల మధ్యే ఉంటూ శ్రమిస్తున్న నిజమైన ప్రజా నాయకుడు జీవన్ రెడ్డి ఆని స్థానికులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో తీళ్ళీ నాయకులు కొలుముల రమణ, గుడిసె జితేందర్ యాదవ్, మసర్తి రమేష్, ముక్క శంకర్ యాదవ్, చెరుపురీ సుభాష్ యాదవ్,ఏనుగు మల్లారెడ్డి, ఏనుగు జోగి రెడ్డి, బల్మూరి లక్ష్మణ రావు, రీక్కల ప్రభాకర్, చెట్ల శేఖర్, ఆడెపు తిరుపతి, జాడి నాగేష్ , నల్ల సత్తి రెడ్డి, బర్ల లక్ష్మీనారాయణ, బీర్పూర్ మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే సహకార సంఘాల అభివృద్ధి

అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి



జగిత్యాల.రూరల్ ప్రభాతవార్త: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ జగిత్యాల సర్వసభ్య సమావేశం సంఘ పిఏసి అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి అధ్యక్షతన సంఘ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించ బడింది. ఈ సమావేశంలో సంఘ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, సభ్యులకు అందిస్తున్న రుణ సదుపాయాలు,రుణాల వసూళ్లు,సంఘ ఆదాయ వ్యయాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌తో పాటు 2026 ఏప్రిల్ 1 నుండి 2026 సెప్టెంబర్ 25 వరకు జరిగిన జమఖర్చుల వివరాలను పరిశీలించి ఆమోదించారు. ఈ సందర్భంగా సంఘం ద్వారా 12 మంది సభ్యులకు 10,99,000 స్వల్పకాలిక రుణాలను అందజేశారు.సంఘం ద్వారా గతంలో మంజూరు చేసిన రుణాలకు సంబంధించి వాయిదాలు సకాలంలో చెల్లించని బకాయిలను నిర్ణీత గడువులోగా వసూలు చేయాలని,నిర్లక్ష్యం వహించే వారిపై సంఘ నిబంధనల ప్రకారం చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. అలాగే, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాలను నామినేటెడ్ పద్ధతిలో నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జి.ఓ.నెంబర్ 432 పై సమా వేశంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సహకార వ్యవస్థలో ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించేందుకు నామినేటెడ్ పద్ధతిని వీడి,ప్రత్యక్ష పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ కార్య క్రమంలో సంఘ పర్సన్ ఇన్ చార్జీలు అల్లాల రమేష్ రావు, శ్రీమతి బేతి రాజవ్వ లక్ష్మి రెడ్డి, ముప్పారపు దేవమ్మ,నీలం లక్ష్మి నర్సయ్య,తోట గంగరాజం, కొక్కుల శంకరయ్య,సంఘ కార్యదర్శి గాజెంగి వేణు,సిబ్బంది బోయిని రాజేష్,అది మల్లేశం, కొక్కుల నవీన్, ఇట్టే సుమన్, పోతుగంటి అజయ్, నారాయణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సర్వే నంబర్ 437లో మొరం తవ్వకాలకు అనుమతులు లేవు

అధికారుల స్పష్టీకరణ





జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని బుధవారం మైనింగ్ ఏడీ జైసింగ్,జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్‌లతో పాటు రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేసేందుకు పరిశీలన అనంతరం అధికారులు రెండు చోట్ల కందకాలు తవ్వించారు.ఈ సందర్భంగా మైనింగ్ ఏడీ జైసింగ్ మాట్లాడుతూ నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 437 దాని పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల నుండి మొరం తవ్వితీసేందుకు ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు.ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా మొరం తవ్వి తరలిస్తే, సంబంధిత వాహనాలను జప్తు చేయడంతో పాటు భారీగా అపరాధ రుసుము విధిస్తామని తీవ్రంగా హెచ్చరించారు.అనంతరం ఆయా ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేవంటూ హెచ్చరిక ఫ్లెక్సీలను అధికారులు ఏర్పాటు చేశారు.

ఉద్యోగ విరమణ పొందిన ఎ ఎస్ ఐ ఎం డి. అజీజుద్దీన్ కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పోలీస్ శాఖలో గత 37 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ప్రస్తుతం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఎ ఎస్ ఐ అజీజుద్దీన్ ను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించి సేవలు మరువమని అన్నారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీఖాన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

జగిత్యాల వార్త



బీజేపీ నేతల ముందస్తు అరెస్టులు

- కాంగ్రెస్ వైఫల్యాలపై కమలనాథుల గళం..

బీర్ పూర్ ప్రభాత వార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో బీర్ పూర్ మండలం లోని బీజేపీ నాయకులు, కార్య కర్తలపై పోలీసులు అక్రమ అరెస్టులకు పాల్పడటంపై బీజేపీ మండల నాయ కత్వం తీవ్రంగా మండి పడింది. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదలు, నేతన్నలు, రైతుల సంక్షేమానికి అందిస్తున్న ఫలాలను ప్రజలకు చేరకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టడమే లక్ష్యంగా బీజేపీ క్షేత్రస్థాయి పోరాటాలకు సిద్ధమైంది.చేనేత, రైతు వ్యతిరేక విధానాలపై తీవ్ర ఆగ్రహం: సిరిసిల్ల నేతన్నలను గత ప్రభుత్వం తరహాలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం వాడుకుని మోసం చేసిందని బీజేపీ నేతలు ఆరోపించారు. పిఎం ముద్రా రుణాల ద్వారా కేంద్రం సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని ధ్వజమెత్తారు. అలాగే, రూ.2 లక్షల ఏకకాల రుణమాఫీ, బోనస్ హామీల అమలులో ప్రభుత్వం విఫల మైందని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయకుండా రైతాంగానికి అన్యాయం చేస్తోందని విమర్శించారు.ప్రజా సమస్యలపై, నిరుద్యోగ యువత తరఫున నిలదీసే తమ నాయకులను ముందస్తుగా ఇళ్లకు వెళ్లి అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని స్పష్టం చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను తక్షణమే భేషరతుగా విడుదల చేయాలని, పోలీసు బలగాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కడం మానుకోవాలని బీజేపీ డిమాండ్ చేసింది. ముందస్తుగా అరెస్ట్ చేసిన నాయకులలు జగిత్యాల జిల్లా బిజెపి కార్యదర్శి పాత రమేష్ మరియు మండల అధ్యక్షులు ఆడేపు నర్సయ్య మరియు వివిధ గ్రామల కార్యకర్తలు ఉన్నారు.

ఎస్.ఎస్.సి,ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు

అక్టోబర్ 11 నుండి ప్రారంభం



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వ హించే ఎస్.ఎస్.సి, ఇంటర్మీ డియట్ సప్లమెంటరీ పరీక్షలు అక్టోబర్ 11వ తేదీ నుండి ప్రారంభం కానున్నా యని జగిత్యాల జిల్లా విద్యాశాఖాధి కారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ థియరీ పరీక్షలు అక్టోబర్ 11 నుండి 17వ తేదీ వరకు జగిత్యాలలో జరగ నున్నాయి. ప్రతిరోజూ రెండు విడతల్లో ఈ పరీక్షలను నిర్వహించనుండగా, ఉదయం సెషన్ 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ 2 గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు కొనసాగుతాయి.థియరీ పరీక్షల అనంతరం ప్రాక్టికల్ పరీక్షలను అక్టోబర్ 23 నుండి 30వ తేదీ వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కేంద్రాల్లో నిర్వహించనున్నారు. సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరూ తెలంగాణ ఓపెన్ స్కూల్ అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. తెలంగాణ ఓపెన్‌స్కూల్. ఓఆర్‌జి ద్వారా తమ హాల్ టికెట్లను వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సూచించారు.

నిస్సహాయతతో కలెక్టరేట్ గడప తొక్కే పేదల కన్నీరు..

తుడవాలి. వారికి అన్ని విధాలా అండగా నిలవాలి

ప్రజల సమస్యలను కుటుంబ సభ్యుల సమస్యలుగా భావించి పరిష్కరించాలి.

పథకాల ప్రయోజనాలు అత్యంత నిరుపేద వర్గాలకు చేరేలా ఉద్యోగులు పని చేయాలి

రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉంటూ పనులు సాధించుకుంటాం

గౌరవెల్లి ప్రాజెక్టు పర్యావరణ అనుమతుల కోసం కేంద్రంతో సంప్రదింపులు

రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీకి వెళ్తాం

కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారి నిర్మాణానికి 170 ఎకరాల డిఫెన్స్ భూమి అప్పగిం

సిద్ధాంతపరమైన వైరుధ్యాలను పక్కనపెట్టి కలిసి పనిచేస్తాం

కరీంనగర్ జిల్లా అభివృద్ధి, సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులపై పూర్తిస్థాయి సమీక్ష కోసం మరోసారి వస్తా ఎ.రేవంత్ రెడ్డి.

కరీంనగర్ నగర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు కృతజ్ఞతలు

రూ.1096.22 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

రూ.28.70 కోట్లతో నిర్మించిన వివిధ అభివృద్ధి భవనాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి

.కరీంనగర్,ప్రభాతవార్త:

సమస్యతో, బాధతో, నిస్సహాయ స్థితిలో కలెక్టరేట్ గడప తొక్కే ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉందనే నమ్మకం కలిగించేలా సమీకృత జిల్లా కలెక్టరేట్ పనిచేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను కుటుంబ సభ్యుల సమస్యలుగా భావించి పరిష్కరించాలని వారి కన్నీరు తుడవాలని పేర్కొన్నారు. ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించే విధంగా పనిచేయాలన్నారు.కరీంనగర్‌లో రూ.51 కోట్లతో నూతనంగా నిర్మించిన సమీకృత జిల్లా కలెక్టరేట్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్సీ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. వేద మంత్రాల, సర్వమత ప్రార్థనల మధ్య జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను కలెక్టర్ కుర్చీలో కూర్చోబెట్టారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేట్ చాంబర్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు.నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రత్యేకంగా ఆహ్వానితులైన జిల్లా ప్రముఖులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పేద ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించేలా పనిచేయాలని అన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యాలయం సంపూర్ణంగా ఉపయోగపడాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు అత్యంత నిరుపేద వర్గాల వరకు చేరే విధంగా ప్రభుత్వ ప్రతినిధులుగా ప్రభుత్వ



ఉద్యోగులు పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ ప్రతినిధులుగా పేదలకు సేవలు అందిస్తున్న ఉద్యోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఐ రాష్ట్రంలో పర్మినెంట్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ తదితర మార్గాల ద్వారా ఉద్యోగాలు చేస్తున్న వారు దాదాపు పదిన్నర లక్షల మంది ఉన్నారని, వారు నాలుగు కోట్ల ప్రజలకు సేవలు అందిస్తున్నారని సీఎం తెలిపారు.సుమారు మూడు శాతం మంది ఉద్యోగులు 97 శాతం ప్రజలకు సేవలు అందిస్తున్నారని, ఇది ఎంతో నిష్ఠ, శ్రమతో కూడుకున్న బాధ్యత అని అన్నారు.ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్నా.. చెడ్డ పేరు రావాలన్నా ఉద్యోగులే కీలకంరాష్ట్ర ముఖ్యమంత్రి లేదా దేశ ప్రధానమంత్రికి మంచి పేరు వచ్చినా, చెడ్డ పేరు వచ్చినా అందులో ఉద్యోగుల పనితీరు కీలకమని సీఎం అన్నారు. ఉద్యోగులు సక్రమంగా పనిచేస్తే ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రధానమంత్రి బాగా పనిచేస్తున్నారని ప్రజలు అంటారని, ఉద్యోగుల పనితీరు సక్రమంగా లేకపోతే ప్రభుత్వాల వల్ల లాభం లేదని ప్రజలు అంటారని పేర్కొన్నారు.ప్రభుత్వాలు ఎన్ని శాసనాలు, చట్టాలు చేసినా, నిధులు, అనుమతులు ఇచ్చినా వాటిని ప్రజలకు చేరవేయాల్సింది ప్రభుత్వ ఉద్యోగులేనని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.840 కోట్లతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద కరీంనగర్ నగర అభివృద్ధికి చర్యలు చేపట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే అభినందించేందుకు తనకు ఎలాంటి సంకోచాలు లేవని అన్నారు.ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని, మిగిలిన సమయంలో కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ రాష్ట్రానికి అవసరమైన పనులు సాధించుకోవాలని చూస్తామని సీఎం తెలిపారు.గౌరవెల్లి ప్రాజెక్టు పర్యావరణ అనుమతుల కోసం కేంద్రంతో సంప్రదింపులు.గౌరవెల్లి రిజర్వాయర్ 98 శాతం పూర్తయిందని, సుప్రీంకోర్టులో కేసు కారణంగా మిగిలిన పనులు పెండింగ్‌లో ఉన్నాయని సీఎం తెలిపారు. ఇటీవల సుప్రీంకోర్టు అనుకూలమైన తీర్పు ఇచ్చిందని, దీనిపై కేంద్ర జలశక్తి మంత్రిని కలిసి పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.వందల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులు నిర్మించినప్పటికీ వాటి వినియోగానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోతే చేసిన పని మొత్తం నిష్ఫలమవుతుందని అన్నారు.తన ఢిల్లీ పర్యటనలను కొంతమంది అపహాస్యం చేస్తూ 78 సార్లు ఢిల్లీ వెళ్లారని విమర్శిస్తున్నారని సీఎం తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసం సిద్ధాంతపరమైన వైరుధ్యాలను పక్కనపెట్టి కలిసి పనిచేస్తాం.విద్యార్థి దశ నుంచి దేశ రాజకీయాల వరకు తనకు అవకాశం రావడం ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సిద్ధాంతపరంగా వైరుధ్యాలు ఉన్నప్పటికీ ప్రజల అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని తెలిపారు.కరీంనగర్ నగర అభివృద్ధికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.అభివృద్ధి పనులు, సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు తదితర అనేక అంశాలపై కరీంనగర్ జిల్లాలో పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించేందుకు మరోసారి వస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద, కరీంనగర్ మేయర్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌష్ అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే శ్రీనివాస్ రెడ్డి డిఆర్ఓ స్వామి, వివిధ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

చింతకుంట అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక

కొత్తపల్లి,సెప్టెంబర్30 (ప్రభాతవార్త)

కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం.. అధ్యక్షులు మేరుగు శివాజీ .. ప్రధాన కార్యదర్శి మేరుగు వినోద్ కుమార్ .. ఉపాధ్యక్షులు మేరుగు శశిధర్ మేరుగు సంపత్.. జాయింట్ సెక్రెటరీలు మెరుగు శివకుమార్ .. ప్రచార కార్యదర్శులు పొత్తూరి జయేందర్, రేణిగుంట అనిల్ మెరుగు సంపత్ .. సాంస్కృతిక కార్యదర్శిలు మేరుగు రాజేందర్,.. క్రీడా కార్యదర్శి రేణుకుంట రోహిత్.. గౌరవ అధ్యక్షులు మేరుగు లక్ష్మీ నారాయణ .. ముఖ్య సలహాదారులుగా మేరుగు పరుశురాం , మేరుగు గట్టయ్య, మేరుగు శ్రీనివాస్, మేరుగు బాబు లు ఎన్నికయ్యారు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని గ్రామ నాయకులు పెద్దమనుషులు పూల దండలు శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మేరుగు శివాజీ మాట్లాడుతూ సంఘం బలోపేతం కొరకు అన్ని వేళలా కృషి చేస్తానని నూతన అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు . ప్రధాన కార్యదర్శి మేరుగు వినోద్ కుమార్ మాట్లాడుతూ సంఘంలో అందరినీ కలుపుకుపోయి అన్ని సమస్యల పరిష్కారానికై



పాటుపడతానని అన్నారు .. ఈ కార్యక్రమంలో చింతకుంట మాజీ ఉపసర్పంచ్ పట్టేం లక్ష్మీ నారాయణ 14వ డివిజన్ కాంగ్రెస్ ఇన్చార్జి పట్టేం రాజేష్ , అంబేద్కర్ యువజన సంఘం మాజీ నాయకులు మేరుగు నారాయణ, మేరుగు అంజయ్య గట్టయ్య , పొత్తూరి మల్లేశం, మేరుగు శ్రీనివాస్, గజ్జెల రాజు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

కరీంనగర్ వార్త

అక్కడ సీఎం.. ఇక్కడ వీసీ.

.ముందస్తు అరెస్టులపై విద్యార్థుల గుస్సా

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



సీఎం రేవంత్‌రెడ్డి కరీంనగర్ కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి వస్తున్న నేపథ్యంలో బుధవారం శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ కరికే మహేష్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని యూనివర్సిటీ విద్యార్థులు తీవ్రంగా ఖండించారు. యూనివర్సిటీలో అక్రమ పోస్టింగులు, లైబ్రరీ సమస్యలు, హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందకపోవడం, కొత్త విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించకపోవడం వంటి సమస్యలపై ప్రశ్నిస్తున్న నాయకులను అరెస్టు చేయడం అణచివేత చర్యగా విద్యార్థులు మండిపడ్డారు. అక్కడ సీఎం, ఇక్కడ వీసీ పోలీసుల అండతో విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు, సమస్యలను లేవనెత్తుతున్న వారినే లక్ష్యంగా చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అరెస్టులతో విద్యార్థుల ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు. వెంటనే ముందస్తు అరెస్టులను నిలిపివేసి, యూనివర్సిటీ సమస్యలపై బహిరంగంగా చర్చించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

మానసిక ప్రశాంతతతోనే విద్యార్థుల విజయం



కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:

విద్యార్థులు ఎలాంటి ఒత్తిడులకు లోను కాకుండా, మానసికంగా ప్రశాంతంగా ఉండి విద్యను అభ్యసించినప్పుడే విజయం సిద్ధిస్తుందని ఆదరణ సేవా సమితి సభ్యురాలు కోమలత అన్నారు. సదరు సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు, పౌచ్ లను పంపిణీ చేసిన అనంతరం ప్రసంగించారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాల వంటి శుభ సందర్భాలలో సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడం అలవరచుకోవాలన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలు నిర్వహించడం సంతృప్తినిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన రాంప్రసాద్ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. హెచ్ఎం దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆదరణ సేవా సమితి సభ్యుల సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు బీర్ల అనిల్, గుంటి మోనిక తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో సీఎంకు వినతిపత్రం ఇవ్వకుండా ఆటో డ్రైవర్ల ముందస్తు అరెస్ట్

కరీంనగర్, క్రైమ్, ప్రభాతవార్త:కరీంనగర్ జిల్లాలో ఆటో డ్రైవర్ల సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చేందుకు సిద్ధమైన ఆటో కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కి తరలించారు. తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకోవడం పట్ల ఆటో కార్మికులు తీవ్ర ఆగ్రహం, నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అరెస్ట్ అయిన ఆటో కార్మిక సంఘం , అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ,జిల్లాలోని దాదాపు 15,000 మంది ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతిన్నదని ఖి ఆవేదన వ్యక్తం చేసారు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం, రాపిడో, ఓలా, ఊబర్ వంటి యాప్‌ల ద్వారా వైట్ నంబర్ ప్లేట్ టూవీలర్లను నడపడం వల్ల తమ పొట్ట కొడుతున్నారని పేర్కొన్నారు.

గ్రామీణాభివృద్ధితోనే దేశ ప్రగతి

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శంకర్



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కమలా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్ సింగాపూర్) ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శంకర్ ఉద్ఘాటించారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, కిట్స్ కళాశాల సెక్రటరీ వి. సతీష్ కుమార్ పుట్టినరోజు వేడుకలను కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య వక్తగా హాజరైన డాక్టర్ శంకర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సైతం అత్యుత్తమ ఇంజనీరింగ్ విద్యను చేరువ చేయాలనే బృహత్తర ఆశయంతోనే యాజమాన్యం ఈ విద్యాసంస్థను నెలకొల్పిందన్నారు. అనంతరం కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వరరావు మాట్లాడుతూ... విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, వారి సర్వతోముఖాభివృద్ధికి కిట్స్ యాజమాన్యం అహర్నిశలు శ్రమిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు డాక్టర్ వేణుగోపాల్, యాకూబ్, ఆఫీస్ సూపరింటెండెంట్ పెంచాల శ్రీనివాస్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు (హెచ్ఓడీలు), ఇంచార్జీలు బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

చెల్పూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



.జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలో గత మాసం రోజులుగా జిల్లాలోని పలుచోట్ల ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు మూడు సంవత్సరాల గడువు ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సహకార సంఘాల అధికారులు ఎన్నికల ప్రక్రియ ప్రారంభించారు. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి ఈనెల 28వ తేదీన ప్రారంభమైన నామినేషన్ల ఎన్నికల ప్రక్రియ 30వ తేదీ సాయంత్రం మూడు గంటలకు ముగిసింది. 227 మంది సభ్యులు ఉన్న ఈ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో 22 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల ఎన్నికల అధికారి కరణ్ కుమార్ ప్రభాతవార్తకు తెలిపారు. ఈనెల 1వ తేదీన ఉదయం 11 గంటలకు నామినేషన్ల పరిశీలన, రెండవ తేదీ మధ్యాహ్నం 11 గంటల నుండి 5 గంటల వరకు ఉపసంహరణ, అనంతరం సాయంత్రం గుర్తులు కేటాయింపు ఉంటుందని అధికారులు వెల్లడించారు. అక్టోబర్ 7వ తేదీ ఉదయం 8 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎన్నికల పోలింగ్ జరుగుతాయని, అర్హులైన ఓటర్ల జాబితాను వెల్లడించడం జరిగిందని ఎన్నికల అధికారి కరణ్ కుమార్ తెలిపారు.

ఎన్నికల్లో హామీ ఇచ్చారు అమలు చేశారు...

..మృతి చెందిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్.



..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ఎన్నికలలో ఇచ్చిన మాటను పెడచెవిన పెట్టేవారు ఎందరో.. కానీ ఇక్కడ మాట ఇచ్చి.. ఇచ్చిన మాటకు కట్టుబడి మరణించిన వారి కుటుంబానికి రూ5000 ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్న నాయకులు చాలా అరుదు.. పూర్తి వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఆరవ వార్డ్ కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ గత కొన్ని సంవత్సరాలుగా ఆ వార్డులో మృతి చెందిన వారికి ఆర్థిక సాయం కింద రూ5000 ఇస్తూ వస్తున్నాడు. బుధవారం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన దుంప మధుకర్ (40) గత రెండు నెలలుగా అనారోగ్య బారిన పడి హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందగా నిరుపేద కుటుంబానికి చెందిన దుంప మధుకర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి దహన సంస్కారాల ఖర్చు కోసం వారి భార్య రాధ కు రూ5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కౌన్సిలర్ ఇప్పటికీ చాలా మంది మృతి చెందగా వారి కుటుంబాలకు రూ 5000 ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుపేదలను అందుకుంటున్న కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ ను పలువురు ప్రశంసిస్తున్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ అవగాహన సదస్సు

చేనేత కార్మికుల సమస్యల కోసం బిజెపి నేతల

క్షేత్రస్థాయి పర్యటన.



..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

భారతీయ జనతా పార్టీ (బీజేపీ),ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం జమ్మికుంట పట్టణంలో శంకర్ నందన గార్డెన్ లో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా, స్థానిక శతరంజి చేనేత (నేతన్నల) కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.ఆయా కార్యక్రమాలకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, కరీంనగర్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లు హాజరై , దిశా నిర్దేశం చేశారు.కేంద్ర ప్రభుత్వం సంప్రదాయ కుల వృత్తులవారి అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన ఖిపీఎం విశ్వకర్మఖి పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం, ఆధునిక శిక్షణ , రాయితీ రుణాల వివరాలను లబ్ధిదారులకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జమ్మికుంటలో ప్రసిద్ధి చెందిన శతరంజి చేనేత కార్మికుల (నేతన్నల) పని ప్రదేశాలను సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నేతన్నలు ఎదుర్కొంటున్న ముడి సరుకు కొరత, గిట్టుబాటు ధరల సమస్య జీవన ప్రమాణాల మెరుగుదలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు ,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కరీంనగర్ జోనల్ ఇంచార్జ్ కందికట్ల సత్యనారాయణ , రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు,మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ గణపతి,కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, తూర్పాటి చందన శంకర్,గుర్రం కావ్య పరశురాములు, సర్పంచ్ కవిడే కుమార్ స్వామి, ఓబీసీ మోర్చా నాయకులు రాచకొండ కొమురయ్య, టంగుటూరి రాజ్ కుమార్, కడర్ల రతన్ కుమార్, గర్దాస్ సతీష్, సంపెల్లి సంపత్ రావు,ఇంగిలి ప్రభాకర్, నరాల రాజశేఖర్, కైలాసకోటి గణేష్,ఆడవాల శ్రీధర్, పొనగంటి రవికుమార్,నాగపురి విక్రం,ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త





సాగునీరు అందించాలని రైతుల ధర్నా, ఏఈకి వినతిపత్రం...

ఇల్లందకుంట ప్రభాతవార్త:

రైతులకు సకాలంలో సాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నిరసిస్తూ బుధవారం ఇల్లందకుంట మండల రైతులు బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి విద్యుత్ శాఖ ఏఈ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ తక్కువ వర్షపాతం, ఎల్నినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కంకణాల రవీందర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తుపాకుల సతీష్, మండల వైస్ ప్రెసిడెంట్ చింతల ఐలయ్య, మహిళా మోర్చా మండల అధ్యక్షులు గుడికందుల పావని, జంగం సమ్మయ్య, గురుకుంట్ల సంజీవ్, తిప్పరబోయిన సమ్మయ్య, ఇంగ్లే రమేష్, ఆళ్ల గోపాల్ రెడ్డి, చిలుక రమేష్,కోడం భరత్, రైతులు, నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

గూడూరులో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం



కమలాపూర్: ప్రభాత వార్త.

ప్రభుత్వ జూనియర్ కళాశాల, కమలాపూర్ ఆధ్వర్యంలో గూడూరు గ్రామంలో నిర్వహిస్తున్న 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాన్ని నిర్వహించారు.గూడూరులోని ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ. జ్యోతి మార్గదర్శకత్వంలో వాలంటీర్లు ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. చెత్తాచెదారాన్ని తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. అనంతరం పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం ఆవశ్యకతపై గ్రామ ప్రజలకు, భక్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోటివేషనల్ స్పీకర్ అడ్వకేట్ జైపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "విద్యార్థి దశ నుండే సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలి. చదువుతో పాటు సేవా గుణాన్ని పెంపొందించుకుని సమాజ శ్రేయస్సు కోసం పని చేయాలి" అని సూచించారు.పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశంతో, "నాట్ మీ బట్ యూ నేను కాదు నీవు"అనే ఎన్ఎస్ఎస్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని వాలంటీర్లు ఉత్సాహంగా సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు

గన్ పార్క్ నిరసనలో జిల్లా తెలంగాణ ఉద్యమ కళాకారులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం మేనిఫెస్టోలో కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు 1000 ఇస్తామని చేర్చడం . పట్ల కాలయాపన చేయడంతో జిల్లాలోని మలిదశ ఉద్యమ నిరుద్యోగ కళాకారులంతా రవీంద్ర భారతి ముట్టడి. లో భాగంగా గన్ పార్క్ వద్ద పాటలతో నిరసన తెలుపడం జరిగింది. పోలీసులు వచ్చి ఆపాలని ప్రయత్నించిన ఉద్యోగం విషయంలో ఎలాంటి స్పష్టత లేనిది ఇక్కడి నుండి కదిలేది లేదని కళాకారులంతా తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లాలోని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల జిల్లా అధ్యక్షులు భూక్య గంగాధర్ నాయక్ తో పాటు జిల్లా కళాకారులు ఓరగంటి రాకేష్ ఈదునూరి రాకేష్ ప్రవంతి స్వామి నారాయణ తదితరులు పాల్గొన్నారు. గంగాధర్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగాల విషయంలో స్పష్టత రానియెడల జిల్లాలో కూడా నిరసన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు .

పథకం ప్రకారమే ఉదయ్‌పై దాడి!..

సంధ్యను ఏ1గా చేర్చాలి....

ఉదయ్‌కు న్యాయం చేయాలని దళిత సంఘాల డిమాండ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త: చిలుక ఉదయ్‌పై జరిగిన దాడి ఘటనలో వంగల సంధ్యను ఏ1గా చేర్చి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం, కిడ్నాప్ కేసులు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన నిందితులందరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని కోరారు. బుధవారం పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి చెన్నూరి శ్రీనివాస్ మాదిగ, మాదిగ జాగృతి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎదుల్ల శంకర్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు ఆవునూరి సతీష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ మాదిగ తదితరులు మాట్లాడారు. ఈ నెల 25న సంధ్య ఫోన్ చేసి పండ్లు తీసుకుని రావాలని ఉదయ్‌ను పిలిచిందని, మార్గమధ్యంలో కొందరు వ్యక్తులు అతడిని కారులో ఎక్కించుకుని నీరుకుళ్ల పరిసర ప్రాంతాలకు తీసుకెళ్లారని వారు ఆరోపించారు. అక్కడ ఉదయ్‌ను నగ్నంగా చేసి కర్రలు, రాళ్లతో దాడి చేశారని, దాడిలో తీవ్రంగా గాయపడిన అతడు స్పృహ కోల్పోయాడని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దాడి జరిగినట్లు పేర్కొన్నారు.ఈ ఘటనలో సుమారు పది మంది పాల్గొన్నారని, ఇప్పటికే ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని తెలిపారు. మిగిలిన నిందితులను కూడా గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వంగల సంధ్యపై కేసు నమోదు చేయాలని కోరారు. అలాగే ఉదయ్‌పై నమోదైన కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.దళితులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని నాయకులు ఆరోపించారు. బాధితుడికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్, మాదిగ జాగృతి, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చిలుక రాజేశం, కన్నూరి ప్రభాకర్, క్యాదాసి రమేష్, శనిగరం రమేష్, ఆరేపల్లి కిరణ్, సది బాబు, ఎదుల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మాంసం విక్రయిస్తే లైసెన్సు రద్దు

అక్టోబర్ 2న దుకాణాలు మూసివేయాలి

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

గోదావరిఖని,ప్రభాతవార్త: గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో మాంసం విక్రయాలు నిర్వహించవద్దని కమిషనర్ జె.అరుణశ్రీ తెలిపారు. ఆ రోజు మాంసం విక్రయాలు జరిపినట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణం లైసెన్సును రద్దు చేయడంతోపాటు నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.నగర పరిధిలోని మాంసం దుకాణాల నిర్వాహకులు గాంధీ జయంతి రోజున విక్రయాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనల అమలును పరిశీలించేందుకు నగరపాలక సంస్థ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు.అక్టోబర్ 2న ఎక్కడైనా మాంసం విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వివరాలను నమోదు చేసి సంబంధిత వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. వ్యాపారులు ముందుగానే నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



విద్యార్థుల్లో నైపుణ్య వికాసమే లక్ష్యం

జిల్లా విద్యాశాఖ అధికారి శారద

సుల్తానాబాద్, ప్రభాతవార్త: విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడమే కౌశల్ బోర్డ్ ప్రీవొకేషనల్ శిక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా విద్యాశాఖ అధికారి శారద అన్నారు. పీఎం శ్రీ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి టీజీఎంఎస్‌లో 6 నుంచి 8వ తరగతుల గణితం, సైన్స్, సోషల్ ఉపాధ్యాయులు, వొకేషనల్ ట్రైనర్స్ (వీటీ)లకు మూడు రోజుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా శారద, ఏఎంవో డాక్టర్ పీఎం షైక్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ప్రీవొకేషనల్ నైపుణ్యాలపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. శిక్షణ ద్వారా ఉపాధ్యాయులకు అవసరమైన మార్గదర్శకాలు, బోధనా పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.శిక్షణ కార్యక్రమం సెప్టెంబరు 30 నుంచి అక్టోబరు 3 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీఎంఎస్ గర్రెపల్లి ప్రిన్సిపాల్ డాక్టర్ గోల్డీ బల్బీర్ కౌర్, ఉపాధ్యాయులు, వొకేషనల్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

ఎల్ఎండి స్టేషన్‌లో తప్పిపోయిన అబ్బాయి



తిమ్మాపూర్, ప్రభాత వార్త : కరీంనగర్ జిల్లా ఎల్ఎండి పోలీస్ స్టేషన్ లో తప్పిపోయిన అబ్బాయి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. తిమ్మాపూర్ మండలంలోని రేణుకుంట టోల్ ప్లాజా వద్ద రాజీవ్ రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా టోల్ సిబ్బంది గమనించి వివరాలు అడుగగా చెప్పక పోవడంతో పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. వివరాల తెలిస్తే 8712670770 నెంబర్ కి తెలుపాలని ఎస్సై అన్వర్ కోరారు. బాలుడిని కరీంనగర్ జిల్లా పిల్లల సంరక్షణ అధికారికి అప్పగిస్తున్నట్లు తెలిపారు.

అంతర్జాతీయ వేదికపై పెద్దపల్లి కీర్తి కిరీటం..

పెద్దపల్లి, ప్రభాతవార్త: అంతర్జాతీయ క్రీడా వేదికపై పెద్దపల్లి గడ్డ పేరును భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా మార్మోగేలా చేసింది మన తెలుగమ్మాయి తానిపర్తి చికిత. ఆసియా క్రీడలు2026 ఆర్చరీ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన చికిత, ఒకే రోజు రెండు స్వర్ణ పతకాలను కైవసం చేసుకొని చరిత్ర సృష్టించింది. చైనాతో జరిగిన హోరాహోరీ పోరులో అమోఘమైన నైపుణ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా, ప్రపంచ రికార్డును సమం చేస్తూ చికిత సాధించిన ఈ విజయం దేశం గర్వించదగ్గ క్షణంగా నిలిచింది. మహిళల ఆర్చరీ విభాగంలో అంచనాలకు మించి రాణించిన చికిత, సాహిల్ జాదవ్‌తో కలిసి బరిలోకి దిగిన మిక్సెడ్ జట్టు విభాగంలోనూ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రెండో స్వర్ణ పతకాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ చారిత్రాత్మక విజయం ద్వారా దేశానికే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా పెద్దపల్లి నియోజకవర్గానికి ఆమె మరువలేని కీర్తిని తెచ్చిపెట్టారు. పెద్దపల్లి నియోజకవర్గం, ఎలిగేడు మండలం, సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన సామాన్య కుటుంబం నుంచి వచ్చి, అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన తానిపర్తి చికిత ప్రయాణం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం. ఎలాంటి క్రీడా నేపథ్యం లేని మారుమూల గ్రామం నుంచి పట్టుదల, నిరంతర సాధనతో ఆమె సాధించిన ఈ విజయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం. ఈ మహా విజయంలో అద్భుత ప్రతిభ కనబరిచిన చికితతో పాటు జ్యోతి సురేఖ, ప్రీతిక ప్రదీప్‌లకు కూడా ఇదే సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు. చికిత రాబోయే రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని దేశానికి మరిన్ని పతకాలు సాధించాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు పెద్దపల్లి శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూలో స్వర్ణం సాధించిన శానగొండ చిన్నారి

ఓదెల,ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి కుంగ్ ఫు పోటీలను మంచిర్యాల జిల్లా సోమగూడెంలోని త్రినేత్ర గార్డెన్స్‌లో ఈ నెల 20న జరిగిన 6వ రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో ఓదెల మండలం శానగొండకు చెందిన దుగ్యాల అభిసస్య స్వర్ణ పతకం సాధించింది. పొత్కపల్లిలోని వశిష్ట పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న అభిసస్య జూనియర్స్ విభాగం డబుల్ నాన్‌చాక్ కాటాలో అత్యుత్తమ ప్రదర్శనతో తన ప్రతిభ కనపరిచి సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచింది. అభిసస్య విజయం సందర్భంగా శానగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ జీల రాజు యాదవ్ అభిసస్యతో పాటు ఆమె శిక్షకుడు డ్రాగన్స్ కుంగ్‌ఫూ గ్రాండ్ మాస్టర్ కొండిల్ల సదానందం, వశిష్ట పాఠశాల ప్రిన్సిపాల్ మ్యాడగోని కిషన్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకం సాధించడం గ్రామానికి గర్వకారణమని సర్పంచ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అభిసస్య మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొని విద్యార్థినిని అభినందించారు.



పెద్దపల్లి వార్త



మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

సద్దుల బతుకమ్మ కానుకగా ఇందిరమ్మ చీరల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త: మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని 10 వార్డు చీకురాయి రోడ్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున తెలంగాణ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ కానుకగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం స్థానిక కౌన్సిలర్ అక్కేపల్లి సుజాత క్రాంతి ఆధ్వర్యంలో నిర్వహించగా, మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై వార్డు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులందరికీ ప్రభుత్వ కానుకగా ఇందిరమ్మ చీరలు అందజేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సత్తు శ్రీనివాస్, ఆర్పీ స్రవంతి, వార్డు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమాన హోదా ఇవ్వాలి

సమావేశాల్లో అన్ని సంఘాలకు అవకాశం కల్పించాలి

జీడీకే11 ఇంక్లైన్ మేనేజర్‌కు నాలుగు సంఘాల వినతి

సీఎల్‌సీ ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి

గోదావరిఖని,ప్రభాతవార్త: సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో ఇకపై నిర్వహించే సమావేశాల్లో అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని నాలుగు సంఘాలు కోరాయి. ఈ మేరకు బీఎంఎస్, టిబీజీకేఎస్, సీఐటీయూ, హెచ్ఎంఎస్ నాయకులు బుధవారం జీడీకే11 ఇంక్లైన్ ఆర్‌జీ1 మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. గుర్తింపు సంఘానికి కేటాయించిన కాలపరిమితి పూర్తయి నందున ప్రస్తుతం ఒక సంఘానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం సముచితం కాదని వారు పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను ఆయా సంఘాలు యాజ మాన్యం దృష్టికి తీసుకెళ్లే విధంగా సమాన ప్రాతినిధ్యం ఉండాలని తెలిపా రు. ఈ కార్యక్రమం లో బీఎంఎస్ నాయకులు డి.కుమారస్వామి, టిబీజీకే ఎస్ నాయకులు వసర్ల జోసెఫ్, సీఐటీయూ నాయకులు జంగపల్లి మల్లేష్, హెచ్ఎంఎస్ తరఫున బల్లి మహేందర్‌లు పాల్గొన్నారు

ఆటల్లో సత్తా చాటిన విద్యార్థులు..

సుల్తానాబాద్, ప్రభాతవార్త: ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఏ విషయంలోనూ ఇతరులకు తీసిపోరని నిరూపించారు. సుల్తానాబాద్ మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సుద్దాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో ఆటల పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా వివిధ క్రీడల్లో పాల్గొని ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఆరేపల్లి రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రత్నాకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, భవిత ఐఈఆర్‌పీ కరుణశ్రీతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను సమాజంలో అందరితో సమానంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. వారికి సమాన గౌరవం, మర్యాద కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవ చేయడం ఉపాధ్యాయులకు లభించిన గొప్ప అవకాశమన్నారు. ఉపాధ్యాయులు సేవాభావంతో విద్యార్థులను అక్కున చేర్చుకుని వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడంతో కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.



మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే!

ప్రజలకు చేరువవుతున్న కాంగ్రెస్ ప్రజాపాలన

సంక్షేమ పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఆదరణ

సిరిసిల్ల సభకు చొప్పదండి నుంచి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం

చొప్పదండి, ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువవు తోందని అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం అన్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో రానున్న రోజుల్లోనూ కాంగ్రెస్ పార్టీదే విజయమని, మళ్లీ అధికారంలోకి వచ్చేది రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్న మహాసభకు చొప్పదండి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా చొప్పదండిలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభకు సంబం ధించిన ర్యాలీ పోస్టర్లను మేడిపల్లి సత్యం నాయకులు, కార్యకర్తలతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పాలన సాగిస్తోందన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

ప్రజలతో మమేకమై పాలన

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకమై పనిచేస్తోందని సత్యం పేర్కొ న్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా పాలనకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థా యిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.సభకు భారీ స్పందిసిరిసిల్లలో జరిగిన మహాసభకు చొప్పదండి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. మండలాలు, గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో తరలివెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించిన సభకు నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున జనసమీకరణ చేపట్టారు.కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సింగిల్‌విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, చొప్పదండి మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ గుర్రం సుజిత్‌రెడ్డి, ఆర్నకొండ మాజీ సర్పంచ్ దామెర విద్యాసాగర్‌రెడ్డి, రాజా నర్సింగరావు, గ్యాజంగి రాములు తదితరులు పాల్గొన్నారు.



రామడుగులో సామూహిక శ్రీమంతాలు

రామడుగు, ప్రభాతవార్త : రామడుగు మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్‌లో బుధవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు బాలింతలకు అన్నప్రాసన కార్యక్రమా న్ని సిడిపిఒ నరసింహారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యతిథి గా రామడుగు సర్పంచ్ ఏండి, మొయి హాజరై మాట్లా డుతూ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు పిల్లల ను అంగన్వాడీ లకు పంపించాలని తల్లులను కోరారు. అంగన్వాడి కేంద్రం లో పోషకాహారం ద్వారా గర్భిణీ స్త్రీలు బాలింతలు ఆరోగ్యం పరిపుష్టిగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ టీచర్లు కార్యదర్శి అంగన్వాడి టీచర్ సుమతి, తదితరులు పాల్గొన్నారు.



షానగర్‌లో పౌర హక్కుల దినోత్సవం..

రామడుగు, ప్రభాతవార్త: రామడుగు మండలంలోని షానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం సర్పంచ్ గునుకొండ శైలజ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్స వం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాటా ్లడుతూ పౌరులందరికీ రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించ బడ్డాయని కుల మత వర్గ ప్రాంత లింగ భేదాలు లేకుండా పౌరులందరూ సమానమన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్, సైన్స నరసింగం, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, జిపిఒ బాపు దేవ్ ఉపసర్పంచ్ చిరుత అంజయ్య వార్డు సభ్యులు పర్లపెల్లి సురేష్, పెంటి శంకర్ కొత్త రమ్యకృష్ణ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి నెట్ బాల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్

మల్యాల , ప్రభాతవార్త; జగిత్యాల జిల్లా నెట్ బాల్ అసోసియేషన్, శ్రీ వాగ్దేవి స్కూల్స్ మల్యాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మల్యాల మండల కేంద్రంలోని శ్రీ వాగ్దేవి హై స్కూల్ గ్రౌండ్ లో జిల్లా స్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ బాల బాలికల టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహించారు, ఈ టోర్నమెంట్లో 320 మంది పాల్గొనగా, ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని మల్యాల ఎస్ఐ సందీప్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు, కార్యక్రమంలో పడాల విశ్వ ప్రసాద్, శ్రీ వాగ్దేవి స్కూల్ కరస్పాండెంట్ పోకల నరేష్ , జిల్లా నెట్ బాల్ సంఘం బాధ్యులు ఎం ఏ ఆరిపోద్దిన్, ప్రధాన కార్యదర్శి గౌతమ్, క్రీడా అబ్జర్వర్ సౌమ్య రెడ్డి, మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ గంగాసాగర్, విశ్వ ప్రసాద్, పిఈటి అక్షయ్ కుమార్, సీనియర్ క్రీడాకారులు నవీన్ ,సుమంత్, యశ్వంత్, సాయి, వంశీ, శిరీష, పూర్ణిమ, చందు పాల్గొన్నారు.



అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కేంద్రం కృషి

మల్యాల , ప్రభాతవార్త; గ్రామాలలో చిన్నారుల ఎదుగుదల తో పాటు గర్భి ణీలు, తల్లుల అభివృద్ధికై కేంద్రం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, అందులో భాగంగానే అంగన్వాడీ కేంద్రాలకు విడుదల చేస్తున్నా పౌష్టికాహారం సద్విని యోగం చేసుకోవాలని బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు అంగన్వాడీ ఉత్సవాల ఇన్చార్జి నిర్మల దేవి అన్నారు, ప్రధాని మోడీ 25 సంవత్సరాల పాలన ముగించుకొని ,జన్మదిన కార్యక్రమాలు పూర్తి చేసుకున్న సందర్భంలో మల్యాల మండలం తక్కలపల్లి లో అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి, కేంద్ర ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ సందర్భంగా కేంద్రాలలో విశేష సేవలం దిస్తున్న అంగన్వాడి టీచర్ కటకం రజిత తో పాటు ఆయాలను సన్మానించారు, కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు మల్లేశం, తక్కలపల్లి గ్రామ ఉప సర్పంచ్ కందుల వినోద్, సాయికుమార్, సురేష్, మైపాల్, టైటాస్, రాజు, రాములు నాగరాజ్, రాజ్ కుమార్, వేణు, మోనిక్ సంకీర్తు పాల్గొన్నారు

అశోక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త: ఇటీవల ఒక విహారయాత్రలకు వెళ్లిన సమయంలో జరిగిన ప్రమాదంలో గాయపడ్డ చొప్పదండి మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ కొట్టె సునీత అశోక్ ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఈ మేరకు త్వరగా కోలుకొని యధావిధిగా పనులను నిర్వహిం చుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లురీ సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, సింగిల్ విండో వైస్ ఛైర్మెన్ నిజానపురం చందు, కౌన్సిలర్లు కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, రాజనర్సింగరావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కొట్టె చందు, పెద్ది రాజేందర్, చాంద్ పాషా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





చొప్పదండి వార్త



నిరుపేదలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యం

మైత్రి ఎండి జక్కని తిరుపతి

చొప్పదండి,ప్రభాతవార్త: వైద్య సేవలను వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మైత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కరీంనగర్ లో ఏర్పాటు చేయడం జరిగిందని ప్రముఖ వైద్యులు ఎండి జక్కని తిరుపతి పేర్కొన్నారు. ఈ మేరకు చొప్ప దండి మాజీ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ తో పాటు పలువురు చొప్ప దండి నేతలు జక్కని తిరుపతిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సంద ర్భంగా ప్రముఖ్య వైద్యులు జక్కని తిరుపతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాం తాలలోని నిరుపేదలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చా మని, వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో వారికి సేవలు అందేలా కృషి చేస్తామని తిరుపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్, శ్రీనివాస్, చాంద్ పాషా తో పాటు పలువురు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా..

బిఆర్ఎస్..బి జె పి నేతల ముందస్తు అరెస్టు

చొప్పదండి,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా పర్యటన పురస్కరించుకొని బుధవారం చొప్పదండి మండలంలోని పలువురి నేతలను చొప్పదండి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని అడ్డుకుంటారన్న నేపథ్యంలో బిఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో రేవెల్లి సర్పంచ్ బంధారపు అజయ్ కుమార్, చొప్పదండి మున్సిపల్ ఏడవ వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి, బి ఆర్ ఎస్ యువత అధ్యక్షులు మారం యువరాజ్ యాదవ్, యువ నాయకులు పోరండ్ల నితీష్, అమరగుండ రాజేశం, చింటూ, అజిత్, 13వ వార్డు కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, దొంతి సారపు సంపత్, చొప్పదండి మండల బిజెపి అధ్యక్షులు మొగిలి మహేష్ తో పాటు పలువురు ఉన్నారు.

ముందు జిల్లాకు మంత్రిని నియమించండి

యువజన సంఘాల సమితి అధ్యక్షులు బంధారపు అజయ్



చొప్పదండి,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బి ఆర్ ఎస్ నేతలను అరెస్టు చేయడం కాదని, ఉద్యమాల ఊపిరి గడ్డ కరీంనగర్ జిల్లాకు ఇంతవరకు మంత్రివర్గంలో ఎవరిని తీసుకోక పోవడం కరీంనగర్ జిల్లాను అవమానపరచడమేనని యువ జన సంఘాల సమితి అధ్యక్షులు, రేవెల్లి సర్పంచ్ బంధారపు అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం పర్యటనను పురస్కరించుకొని బి ఆర్ ఎస్ నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన నేపథ్యంలో బంధారపు అజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంతో ప్రాధాన్యత ఉన్న కరీంనగర్ జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మంత్రి పదవి అయిన ఇవ్వకపోవడం దారుణమని, కనీసం ప్రభుత్వ విప్ పదవి కూడా ఇవ్వకపోవడం పట్ల కరీంనగర్ జిల్లా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందన్నారు. జిల్లాకు మంత్రి పదవిని, కనీసం విప్పు పదవి నైనా కేటాయించి కరీంనగర్ జిల్లా పై ఉన్న ప్రేమను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాటుకోవాలని అజయ్ కుమార్ కోరారు.

అరెస్టులతో అణిచివేయలేరు

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య

బోయిన్ పల్లి ప్రభాత వార్త

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో, కరీంనగర్‌లోని తన నివాసం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్యను పోలీసులు అరెస్ట్ చేసి 2 టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా కత్తెరపాక కొండయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గారి ఆశీస్సులతో, కేటీఆర్ గారి నాయకత్వంలో సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అద్భుతంగా తీర్చిదిద్దామని అన్నారు. సిరిసిల్ల జిల్లా ప్రజలు కేసీఆర్ ని, కేటీఆర్ ని ఎన్నటికీ వపేర్కొన్నారు.రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ వ్యకి ్తగత దూషణలకు దిగ డం సరికా దని, ఈ రోజు సిరిసిల్లలో జరిగే సభలో కేసీఆర్ గారిని లేదా కేటీఆర్ గా రిని దూషి స్తే



బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సహించబోవని కత్తెరపాక కొండయ్య హెచ్చరించారు.అరెస్టులు, నిర్బంధాలతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల గొంతును అణిచివేయలేరని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు.రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని కత్తెరపాక కొండయ్య అన్నారు.

ప్రజాపాలన కాదు ఇది ప్రతీకార పాలన ఇది

హిట్లర్ పాలన మించి రేవంత్ పాలన వుంది రాష్ట్రంలో

బి ఆర్ ఎస్ నాయకులూ కొంకటి శేఖర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో దిలీ రేవంత్ రెడ్డి సభ కార్యక్రమ ఉన్నందున బోయినపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులను ముందస్తుగా పోలీసులతో ఉదయం 4గంటలకే అరెస్ట్ చేయడం దారుణం అని రేవంత్ రెడ్డిది ప్రజా పాలన అంటూ మరోపక్క ప్రతీకార పాలన చేస్తూ .ప్రతిపక్ష పార్టీల నాయకులను మరియు ప్రజాస్వామ్య వాదులను ఎక్కడ నిలదిస్తారో అని ప్రివెంట్ అరెస్ట్ లు చేపిస్తున్నాడు ఇలాంటి పిరికివాడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి అవ్వడం మన సిగ్గుచేటు అని అన్నారు రేవంత్ రెడ్డి దమ్ము ఉంటె ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చకుండా ఈరోజు కేవలం రాజకియం కోసం ప్రజాదనం దుర్వినియోగం చేయడానికి సభలు పెడుతున్నాడు తప్ప అందులో ఎలాంటి అబివృద్ధి లేదు అని అన్నారు .అధికారం వుంది కదా అని పోలీసుల బలం తో ఈరోజు బోయినపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్ట్ చేస్తూ రక్షస ఆనందం పొందుతున్నాడు అని అన్నారు ప్రజల కోసం బి ఆర్ ఎస్



పార్టీ మరింత ముందుకు వెళ్తూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుంది అని అన్నారు రాష్ట్రంలో మళ్లి ప్రజలు కెసిఆర్ గారి పాలన కోరుకుంటున్నారు అని అన్నారు.వివిధ గ్రామాల నుండి బి ఆర్ ఎస్ నాయకులను అరెస్ట్ చేసారు అరెస్ట్ అయినా వారిలో బి ఆర్ ఎస్ నాయకులూ కొంకటి శేఖర్ . దేశాయిపల్లి సర్పంచి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి .మన్వాడ సర్పంచి కట్ట గోవర్ధన్ .మల్లరపు చందు .దూస మధు .వర్ధవెల్లి మాజీ సర్పంచి రాజు .తిరుపతి .త్నోటి మధుకర్ .నాగుల శ్రీనివాస్ గౌడ్ .మాజీ ఉప సర్పంచి మోతె ఎల్లారెడ్డి .గురిజలా కోటి .కొనుకటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్,బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

చందుర్తి,సెప్టెంబర్30: ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ సందర్భంగా చందుర్తి మండలంలో బి ఆర్ఎస్, బిజెపి, మాల మహానాడు నాయకులను బుధవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలిస్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీలను అమలు చేసి సిరిసిల్ల పర్యటనకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రశ్నించినందుకు ముందస్తు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మరాటి మల్లిక్, మాజీ ఎంపీపీలు చిలుక పెంటయ్య,తిప్పని శ్రీనివాస్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు నీరటి



శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్,మాజీ సర్పంచులు కొమ్ము రమేష్,చిలుక అంజి బాబు,నాయకులు బైరగోని రమేష్,బత్తుల కమలాకర్, సిరికొండ మల్లయ్య,బిజెపి నాయకులు సిరికొండ శ్రీనివాస్,అంబాల శ్రీకాంత్ లను అదుపులోకి తీసుకున్నారు.

బోయిన్ పల్లి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సన్మానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల కేంద్రం లో వేములవాడ వైపు వెళుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బోయిన్ పల్లి లో కాసేపు కార్యకర్తల తో ముచ్చటించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ నేతలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు



వేములవాడ వార్త

వరద వెళ్లి నూతన గౌడ సంఘం కమిటీ నియామకం



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని వరద వెళ్లి గ్రామ నూతన గౌడ సంఘం కమిటీ నియామకం చేశారు.ఈ సందర్భంగా వరద వెళ్లి గౌడ సంఘం నూతన కమిటీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్ ,ఉపాధ్యక్షులు బలగం పరశురాం గౌడ్ ,ప్రధాన కార్యదర్శి కైరా శ్రీనివాస్ గౌడ్ క్యాషియర్ బుర్ర తిరుపతి గౌడ్ సంయుక్త కార్యదర్శి నాగుల సాంబయ్య గౌడ్ సంయుక్త కార్యదర్శి బుర్ర పరశురాం గౌడ్ నియామకం అయినట్లు తెలిపారు.

దుర్గామాత మండప నిర్మాణానికి విరాళాలు



చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో కవిరి వద్ద శ్రీ దుర్గా మాత శాశ్వత మండప నిర్మాణానికి గ్రామానికి చెందిన వడ్నాల బాలరాజు లావణ్య దంపతులు రూపాయలు 1,50,000 విరాళాలను బుధవారం ఆలయ కమిటీకి అందజేశారు.అలాగే గంప ఆంజనేయులు ఉమాదేవి దంపతులు రూపాయలు 30,000 వేలు. గంప శ్రీనివాస్ రమాదేవి దంపతులు 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సింగిరెడ్డి వనజ దంపతులు వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కటకం మల్లేశం నాయకులు కటకం చంద్రయ్య. తాడిశెట్టి తిరుపతిరెడ్డి. కటకం సంజీవ్. ఏనుగుల లచ్చిరెడ్డి. ఎండి, అజీమ్. గంప కైలాసం.గంప శ్రీనివాస్. వికృతి శ్రీనివాస్. దినాకర్. బాబు. వడ్నాల శంకరయ్య, రాజిరెడ్డి. గడ్డం తిరుపతిరెడ్డి. కనకరాజు. వికృతి రఘు తదితరులు పాల్గొన్నారు

రాశి అమేజ్ బిజీ పత్తి ప్రదక్షిణ క్షేత్రం



బోయిన్ పల్లి ప్రభాత వార్త

గూడూరి తిరుపతిరెడ్డి వ్యవసాయ క్షేతంలో రాశి సీడ్స్ వారి పత్తి రాశి అమేజ్ ప్రదర్శన క్షేతం ఏర్పాటు చేయడం చేశారు . ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఎమ్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాశి అమేజ్ పత్తి రకం తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడినిస్తుందని రసం పీల్చు పురుగులైన పచ్చ దోమ తెల్ల దోమలు సమర్థవంతంగా తట్టుకుంటుందని దీనివల్ల రైతుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిమిస్తుందని తెలిపారు అలాగే తొందర పంటకు చేతికి వచ్చి రైతుకు అధిక లాభాలు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఎస్ ఓ రాజశేఖర్ రెడ్డి చందు హరీష్ తో పాటు వెంకటరావుపల్లి, గ్రామాలకు చెందిన సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.

బెల్ట్ దందాతో గ్రామాల్లో గుబులు!

తీర్మానాలు చేసినా ఆగని అక్రమ మద్యం విక్రయాలు

నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు

అధికారుల పర్యవేక్షణపై ఆరోపణలు తనిఖీలు చేయాలనీ గ్రామస్థుల డిమాండ్

మంథని రూరల్ ప్రభాతవార్త

:మంథని మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణపై గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించకూడదంటూ కొన్ని గ్రామపంచాయతీ పాలకవర్గాలు తీర్మానాలు చేసినప్పటికీ, అక్రమంగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ తీర్మానాలు ఒకవైపు.. గ్రామాల్లో కొనసాగుతున్న మద్యం విక్రయాలు మరోవైపు అన్నట్లుగా పరిస్థితి ఉందని వారు వాపోతున్నారు. ..అడ్డూ అదుపు లేకుండా విక్రయాలుమండలంలోని కొన్ని గ్రామాల్లో బెల్ట్ షాపుల పేరుతో అనధికారికంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో ఎక్కడ చూసినా మద్యం సులభంగా లభిస్తుండటంతో మద్యం వినియోగం పెరుగుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యువతపై దీని ప్రభావం పడుతోందని వారు చెబుతున్నారు. పంచాయతీ తీర్మానాలు బేఖాతర్ గ్రామాల్లో బెల్ట్ షాపులను నియంత్రించాలని కొన్ని గ్రామపంచాయతీలు తీర్మానాలు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో పెద్దగా మార్పు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. పంచాయతీ తీర్మానాల అనంతరం కూడా మద్యం విక్రయాలు కొనసాగుతుండటంతో సంబంధిత శాఖల పర్యవేక్షణపై గ్రామస్తులు ప్రశ్నలు సంధిస్తున్నారు. ..ధనార్జనే ధ్యేయంగాకొన్ని ప్రాంతాల్లో అధిక లాభాల కోసం మద్యంలో



స్పిరిట్ లేదా ఇతర పదార్థాలు కలిపి విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలు అధికారుల తనిఖీలు, మద్యం నమూనాల పరీక్షల ద్వారా నిర్ధారణ కావాల్సి ఉంది. కల్తీ మద్యం విక్రయాలు నిజమైతే ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తనిఖీలు ఎక్కడ గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణపై ఎక్సైజ్ అధికారులు, పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేస్తున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అలాగే మద్యంలో కల్తీ చేస్తున్నారనే ఆరోపణలపై ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పద మద్యం నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపించాలని కోరుతున్నారు.ఉన్నతాధికారులు స్పందించాలిగ్రామపంచాయతీల తీర్మానాలను పరిగణనలోకి తీసుకుని గ్రామాల్లో జరుగుతున్న మద్యం విక్రయాలపై సమగ్రంగా విచారణ చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించి, అక్రమ మద్యం విక్రయాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

బ్యాంకింగ్ లావాదేవీల్లో అప్రమత్తత అవసరం

ప్రజలను మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్లు

కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ కె. ఉదయశ్రీ

మంథని రూరల్ ప్రభాతవార్త

:బ్యాంకింగ్ లావాదేవీలు, డిజిటల్ చెల్లింపుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ కె. ఉదయశ్రీ సూచించారు. బుధవారం మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ కె.ఉదయశ్రీ మాట్లాడుతూ లోన్ యాప్‌లు, లాటరీలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, పాన్ కార్డు అప్‌డేట్, ఆధార్ కార్డు లింకేజీ పేరుతో వచ్చే అనుమానాస్పద మెసేజ్‌లు, లింక్‌లను నమ్మవద్దని సూచించారు. ఓటీపీలు, ఏటీఎం పిన్‌లు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దన్నారు.గూగుల్‌లో లోన్ యాప్‌ల కోసం వెతకడం చేయవద్దని, సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే అంశాలను ఆసరాగా చేసుకుని ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. డెబిట్, క్రెడిట్ కార్డులను ఉపయోగించే సమయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బ్యాంకు ఖాతాదారులు తమ కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు సమర్పించాలని కోరారు.రైతుల వ్యవసాయ అవసరాల కోసం పంట రుణాలు అందించేందుకు బ్యాంకు ఎల్లప్పుడూ ముందుంటుందని, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. పాడి పశువులు, గొర్రెలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ తోటలు, పాలీహౌస్‌లు, పవర్ టిల్లర్లు, గోదాములు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, గోల్డ్ లోన్లు, స్వయం సహాయక సంఘాలు, గృహ నిర్మాణం,



వ్యాపారాలు, వ్యక్తిగత రుణాలు, విదేశీ విద్య తదితర అవసరాలకు వివిధ రకాల రుణ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.సహకార బ్యాంకు ద్వారా యూపీఐ, ఐఎంపీఎస్, గూగుల్ పే, ఫోన్ పే తదితర డిజిటల్ సేవలు అందుబాటులో ఉన్నాయని, నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.అలాగే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనకు రూ.436, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనకు రూ.20 చెల్లించి బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సహకార బ్యాంకు యందు అత్యధికంగా 8 శాతం వడ్డీ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక, జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సహకార బ్యాంకు, సహకార సంఘాల ద్వారా అందిస్తున్న రుణాలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా రమేష్ టీం బుర్ర కథ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ కుడుదుల వెంకన్న, సర్పంచ్ తోట పోచయ్య, ఉపసర్పంచ్ కీర్తి సాయి, కేడీసీసీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సందెబోయిన శ్రీనివాస్, ఎఫ్ ఎల్ సి మోహన్ రావు, బ్యాంకు సిబ్బంది మహేశ్వరి, సహకార సంఘం సిబ్బంది నారామల్ల విద్యాసాగర్, పైడాకుల రాకేష్,, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలి

మండల వ్యవసాయ అధికారి జే.అనుష

ముత్తారం, ప్రభాతవార్త:

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి పంటకు బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు, సుడిదోమ వచ్చే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి జే. అనుష సూచించారు. ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో సాగు చేస్తున్న వరి పంటలను మండల వ్యవసాయ అధికారి జే.అనుష బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు సోకినప్పుడు ఆకులు పైభాగం నుంచి కింది భాగం వరకు అలల మాదిరిగా పసుపు రంగులోకి మారి ఎండిపోతాయని తెలిపారు. నివారణకు స్ట్రాంటోమైసిన్ 0.2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. సుడిదోమ మొక్కల మొదల వద్ద చేరి రసం పీల్చడం వల్ల మొక్కలు ఎండిపోతాయని, పొలంలో అక్కడక్కడ సుడులు సుడులుగా ఎండిపోయినట్లు కనిపిస్తుందని తెలిపారు. పొలంలో కాలి బాటలు తీసి గాలి ప్రసరణకు అవకాశం కల్పించడం ద్వారా సుడిదోమ ఉధృతిని తగ్గించవచ్చని సూచించారు. సుడిదోమ నివారణకు డైనోటెఫ్యూరాన్ 0.4 గ్రాములు లేదా పైమెట్రోజైన్ 0.6 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ ప్లస్ ఎతిప్రోల్ 0.25 గ్రాములు లీటర్ నీటికి కలిపి, మందు పైరు మొదల వద్ద పడేలా పిచికారీ



చేయాలని తెలిపారు. రైతులు తమ పొలాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ తెగుళ్లు లేదా పురుగుల ఉనికి గుర్తించిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బి. శశిధర్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

మంథని వార్త





సోషల్ మీడియా దుర్వినియోగం పై అవగాహన సదస్సు

మంథని ప్రభాతవార్త:

మంథని షెడ్యూలు తెగల బాలికల ఆశ్రమ జూనియర్ కళాశాలలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఇంటర్నెట్ యుగంలో లో సోషల్ మీడియా వాడకం,దుర్వినియోగం పై చట్ట పరమైన అంశాలు వివరించారు ,ఈ సమావేశం లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుధారాణి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె రఘోతం రెడ్డి,ప్రిన్సిపల్ బి వసుందర, న్యాయవాది శేషభూషన్ కాచే పాల్గొన్నారు

అంటరానితనం నిర్మూలించడం అందరి బాధ్యత

తాసిల్దార్ పర్నాంది సుమన్



రామగిరి ప్రభాతవార్త

గ్రామాలలో అంటరానితనం నిర్మూలించడం అందరి బాధ్యత అని రామగిరి తాసిల్దార్ పర్నంది సుమన్ అన్నారు. రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో బుధవారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామంలో ఒకరి తక్కువ ఒకరు ఎక్కువ కులమత భేదాలు లేకుండా కలిసిమెలిసి జీవించాలని, కుల మతాలను ప్రేరేపిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇల్లందుల సంజీవ్, ఏఎస్ఐ స్వామి, జి పి ఓ లు శివ, నరేష్, పంచాయతీ కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ వర్ధంతి లో పాల్గొన్న నాయకులు



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో రాంనగర్ లో అల్లి మల్లయ్య ప్రథమ వర్ధంతి బుధవారం నిర్వహించగా నాయకులు హాజరై మృతుడు అల్లి మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ పల్లె ప్రతిమపిపీరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూద రి సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్, కాపుర బోయిన భాస్కర్, బిజెపి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ,ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు లు పబ్బ ప్రవంతి వెంకటేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మని తేజ, కెక్కర్ల ఉషఅశోక్, జక్కుల పద్మచందన్, బత్తుల రాజమణిరమేష్, స్థానిక నాయకులు అమరగొండ శ్రీనివాస్, మెడికల్ భరత్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం పట్టణ అధ్యక్షుడిగా సూరజ్

ధర్మపురి, ప్రభాతవార్త:

భారతీయ జనతా యువమోర్చా ధర్మపురి పట్టణ అధ్యక్షుడిగా మండలోజు సూరజ్‌ను నియమించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఈట్టిడి రాజు ఆదేశాల మేరకు ధర్మపురి బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.అలాగే బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నమనేని వేణు ఆదేశాల మేరకు జిల్లా బీసీ మోర్చా కార్యదర్శిగా పోతంశెట్టి శేఖర్ ను నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి



తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిల్లి శ్రీనివాస్, తిరుమందాస్ సత్యనారాయణ, సంగి మాధవ్,నరెడ్ల శంకర్,బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రతి పౌరుడు తన హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు సమాజంలో సమానత్వం, సోదరభావాన్ని పెంపొందించుకోవాలని స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని ఆరేపెల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుల, మత, ఆర్థిక భేదాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో విద్యకు ఎంతో ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి, గ్రామ సర్పంచ్ మధుకర్, ఉప సర్పంచ్ జాడి రవి,అంబేద్కర్



సంఘం నాయకులు పారిపెల్లి రాజమల్లయ్య,అరికిళ్ల సతీష్ జిల్లపెల్లి రవి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కుంబాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానానికి గూడ్స్ వాహనం విరాళం

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి హైదరాబాద్‌కు చెందిన ఆశిష్ కులకర్ణి, కవిత దంపతులు రూ.6.50 లక్షల విలువైన మారుతి సుజుకి గూడ్స్ వాహనాన్ని విరాళంగా అందజేశారు. దేవస్థానంలోని వివిధ పనులకు వినియోగించేందుకు వాహనాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ దాతలకు



స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులు,వేద పండితులు,సిబ్బంది తదితరులు

ఇచ్చిన అప్పు తిరిగి చెల్లించాలని అడిగినందుకు యువకుడిపై దాడి

రామగిరి ప్రభాతవార్త

ఇచ్చిన అప్పు తిరిగి చెల్లించాలని అడిగినందుకు యువకుడి పై ఉలి తో దాడి చేసిన ఘటన రామగిరి మండలం బేగంపేట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే అప్పుగా ఇచ్చిన రూ.2 లక్షలు తిరిగి ఇవ్వాలని అడిగినందుకు తనపై దాడి చేసినట్లు బేగంపేట గ్రామానికి చెందిన సాయిరాం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు.. బుధవారం మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో అప్పు విషయమై మాట్లాడుకుందామని తాళ్లపల్లి నరేష్.. సాయిరాంను సమీపంలోని ఇటుక బట్టీల వద్దకు పిలిచాడు. అక్కడ అప్పు విషయమై ఇద్దరి మధ్య మాటామాటా పెరిగిన అనంతరం నరేష్ కట్టెతో తనపై దాడి చేసినట్లు సాయిరాం పేర్కొన్నాడు.ఆ దాడి అనంతరం సాయిరాం అక్కడి నుంచి ఇంటికి వెళ్లాడు.



కొద్దిసేపటి తర్వాత నరేష్ కూడా ఇంటి వద్దకు వచ్చి మరోసారి గొడవ జరుగగా నరేష్ ఉలితో దాడి చేయడంతో తాను తీవ్రంగా గాయపడినట్లు సాయిరాం తెలిపాడు. కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సాయిరాం ఫిర్యాదు మేరకు రామగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంథనిలో ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు ప్రారంభం

మంథని ప్రభాతవార్త:

దసరా నవరాత్రులకు ముందు ప్రారంభమయ్యే బొడ్డెమ్మ వేడుకలను బుధవారం పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు బొడ్డెమ్మ చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరెడ్డి , కోశాధికారి శేఖర్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ బొడ్డెమ్మ వేడుకల్లో రెడ్డి సంక్షేమ సంఘం మహిళలు, చిన్నారులు పాల్గొని ఆటపాటలతో కాలక్షేపం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మంథని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బొడ్డెమ్మ వేడుకలను అదే విధంగా రానున్న బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం మహిళలు అందరూ పాల్గొని



విజయవంతం చేయాలని కోరారు. క్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

జిఎం ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

రామగిరి ప్రభాతవార్త

రామగుండం ఆర్ జి త్రీ డివిజన్ జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ 58 వ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరకోప్పుల తులసి రామ్ గౌడ్ జిఎం కార్యాలయంలో బుధవారం ఆయనను మర్యాదపూర్వంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జిఎం ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట లద్నపూర్ సర్పంచ్ వనం రాంచేందర్ రావు కాళేశ్వరం దేవస్థానం బోర్డు



సభ్యులు కాటం సత్యం, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ నాయకులు మడ్డీ రాజ్ కుమార్, ఉయ్యాల కుమార స్వామి,బీక్ష నాయక్, నాయకులు, బొద్దుల రవీందర్ యాదవ్, తాటి సతీష్, సిద్ధం రాం నారాయణ, మార్కొండ సంతోష్ తదితరులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం అట్టహాసంగా జరిగిన సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావుకు చుక్కెదురయ్యింది. ముఖ్యమంత్రి కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు నామినేటెడ్ బాధ్యతలో ఉన్న ముఖ్య కొందరు ముఖ్య నాయకులు ముఖ్యమంత్రి హెలీప్యాడ్ కు చేరుకున్న తరుణంలో, ప్రారంభోత్సవం , అదేవిధంగా తిరిగి వెళ్తున్న సమయంలో, వెలిచాల రాజేందర్ రావు ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసే ప్రయత్నం చేయగా అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది పక్కకు నెట్టివేశారు.. ఆ సంఘటనను చూసిన అక్కడ ఉన్న అధికారులు, మీడియా ప్రతినిధులు కొందరు “పాపం వెలిచాల“ అంటూ ఆశ్చర్య చకితులయ్యారు. వెలిచాల రాజేందర్ రావును సిబ్బంది తిరిగి ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసే విఫలమయ్యాడు.

ధర్మపురి వార్త



మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని బతికపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాలుసాని రవిగౌడ్, విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన గడ్డం మధు కుటుంబాలను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకుడు తాటిపర్తి ప్రభాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వర్‌రెడ్డి,మధుకర్‌గౌడ్, మాజీ సర్పంచ్ కిషన్‌గౌడ్, వార్డు సభ్యుడు బాలుసాని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మడిగేల తిరుపత, నాయకులు షేక్ షకీల్, బాలుసాని లక్ష్మణ్‌గౌడ్, గంగాధర్‌గౌడ్, మల్లేశంగౌడ్, పోచంపల్లి రవి, మడిగేల మనోహర్, క్యాస గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్‌లో హిమవర్షిణికి ద్వితీయ స్థానం



పెగడపల్లి, ప్రభాతవార్త:

జగిత్యాల ఐడీఓసీ ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్‌లో పెగడపల్లి పీఎంఎస్ హెచ్‌ఆర్ఐ ఆదర్శ పాఠశాల విద్యార్థిని కె. హిమవర్షిణి ద్వితీయ స్థానం సాధించింది. సభా నిర్వహణ, ప్రశ్నలు అడగడం, సమాధానాలు ఇవ్వడం, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించడంలో ఆమె ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు అంజనేయులు, సుధాకర్, యు. సంధ్యారాణి, చంద్రలేఖలు హిమవర్షిణిని అభినందించారు. విద్యార్థి సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.

యమధర్మరాజు ఆలయంలో అభిషేకం.



ధర్మపురి ప్రభాతవార్త.

భరణి నక్షత్రం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన యమధర్మరాజు ఆలయంలో బుధవారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు స్వామివారికి పురుష సూక్తం,శ్రీ లక్ష్మీ సూక్తం, మన్య సూక్తంతో పూజలు పూజలు నిర్వహించిన అనంతరం అభిషేకం నిర్వహించారు. అలాగే ఆయుష్య హోమం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

రామగుండం కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞలు పొడిగింపు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: సాధారణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ పలు ఫిర్యాదు లు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచు కుని ఈ నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 2026 అక్టోబర్ 1 నుంచి నవంబర్ 1 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. భారతీయ న్యాయ సంహిత బీఎనఎస్ సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే చిన్న పిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బంది కలగకుండా, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు డీజే ధ్వనులు, డ్రోన్లపై కూడా నిషేధాజ్ఞలు పొడి గించినట్లు తెలిపారు. వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్ 2016, సిటీ పోలీస్ యాక్ట్, పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం 2026 అక్టోబర్ 1 ఉదయం 6 గంటల నుంచి నవంబర్ 1 ఉదయం 6 గంటల వరకు ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. బండ్ల పేరుతో సంస్థలు, కార్యాల యాలను బలవంతంగా మూసివేయించడం, ఒత్తిడి చేయడం లేదా బెదిరిం పులకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

అన్న.. ఖైరతాబాద్ అయిన.. రేపు హుజూరాబాద్ అయిన.. గెలుపు మనదే..



సిఎంకు.. స్వాగతం పలికిన ఓడితల ప్రణవ్..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: రాష్ట్రంలో గడిచిన మూడు సంవత్సరాలలో రాజకీయంగా అనేక మలుపులు అన్ని పార్టీలలో చోటు చేసుకున్నాయి. ఇటీవల ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ శాసనసభ సభ్యత్వాన్ని కోర్డు రద్దు చేయడంతో ఖైరతాబాద్‌లో అక్కడ ఉపఎన్నిక అనివార్యం అయింది. దీనికి తోడు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి పలువురు కాంగ్రెస్ నేతలపైన, అసెంబ్లీ స్పీకర్‌పైన పలుమార్లు చోటుచేసుకున్న సంఘటనలపై ఎథిక్స్ కమిటీకి అన్ని కోణాల నుండి పాడి కౌశిక్‌రెడ్డిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేయడంతో అటు స్పీకర్ పరిధిలో ఒక తీర్పు,... న్యాయస్థానం పరిధిలో మరో తీర్పు ఉండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఖైరతాబాద్ స్థానం అనంతరం హుజూరాబాద్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక తప్పేదేమోనన్న..? చర్చోపచర్చలు సర్వత్ర జరుగుతున్న సమయంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల పర్యటనకు వచ్చిన సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి కరీంనగర్‌లో హెలికాప్టర్ నుండి దిగగానే ఓడితల ప్రణవ్ పుష్పగుచ్ఛం అందజేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికారు. ఆ కొద్ది సమయంలోనే హుజూరాబాద్ అంత భేష్.. పరిస్థితులు కలిసి వస్తే.. హుజూరాబాద్‌కు బాద్‌షాగా అవకాశం నీదే తమ్ముడు.. అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి అనడంతో.. ప్రణవ్ బాబు అన్న అంత మీదయా.. అటు ఖైరతాబాద్ స్థానం మనదే.. ఇటు హుజూరాబాద్ స్థానం మనదే.. మీ ఆశీస్సులు మా నియోజకవర్గంపై ఉంచాలి. శక్తివంచన లేకుండా ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్తున్నాము.. మా నియోజకవర్గాన్ని, మా ప్రజలను ఆదారించండి.. మరో మారు ఆశీర్వదించండి అంటూ ప్రణవ్ బాబు ముఖ్యమంత్రిని వేడుకోవడంతో హుజూరాబాద్‌కు మరింత బలం చేకూరినట్లయింది.

రాష్ట్రమంతటా.. అటు ఖైరతాబాద్.. ఇటు హుజూరాబాద్..

ఎందుకో ఎమో.. రాష్ట్రంలోనే ఉద్యమాల పురిటిగడ్డ.. హుజూరాబాద్ గడ్డ.. నాటి జమ్మికుంట ఆదర్శ కాలేజీలో విద్యనభ్యసించిన లెఫ్ట్ పార్టీ ఉద్యమ కిరటాలతో పాటు ప్రపంచ దేశాలకు దేశ నలుమూలాల హుజూరాబాద్ గడ్డను పరిచయం చేసిన తెలుగు బిడ్డ పివి నర్సింహారావు.. నాటి తెలంగాణ మొదటి దశ ఉద్యమం 1969 మొదలుకుని, నిన్న, మొన్నటి వరకు 2001 నుండి 2014 వరకు తెలంగాణ రెండోవ దశ ఉద్యమం ఉవెత్తిన లేవడానికి ఉద్యమ బిడ్డలను తమ పొత్తికడుపుల్లో దాచుకుని పొరుబిడ్డలుగా తీర్చిదిద్దిన హుజూరాబాద్ శాసనసభ నియోజకవర్గానికి ఎందుకో ఎమో.. అప్పుడప్పుడు మధ్యంతర ఉప ఎన్నికలు వచ్చి పోతున్నాయి. 2021 డిసెంబర్‌లో జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నిక భారతదేశ చరిత్రలోనే అత్యంత ఖరీదైన శాసనసభ ఉప ఎన్నికగా చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. నేడు ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నిక అనివార్యం అయిన వేళ, రాష్ట్ర అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ స్పీకర్ ద్వారా హుజూరాబాద్ స్థానంపై ఎదైన కఠినమైన నిర్ణయాలు తీసుకుంటే రేపు హుజూరాబాద్‌లో మరో మారు ఉప ఎన్నిక అనివార్యం అవుతుందని రాజకీయ విశ్లేషకులు, మేధావి వర్గాలు చర్చోపచర్చలు జరుపుతున్నారు. దీనికి తోడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్, సిరిసిల్ల పర్యటనకు రావడం హుజూరాబాద్ కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్ ముఖ్యమంత్రిని కలుసుకోవడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎందుకో ఎమో.. హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల గ్రహచారం ఎలా ఉందో..ఎమో.. ఇక ప్రజల ముంగిట్లోకి మరో మారు రాజకీయ పార్టీలు రానున్నాయి..?

నేటి నుండి రైల్వే అధికారుల స్పెషల్ డ్రైవ్..

ఒరిజినల్ ఐడి లేకపోతే 500 జరిమానా..



జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: రాష్ట్రంలో సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వేజోన్‌లో పండుగలు సమీపిస్తుండడంతో రైల్వే శాఖ సికింద్రాబాద్ నుండి దేశంలోని అనేక ప్రాంతాలకు రద్దీని తట్టుకునేందుకు ఈ నెల ఆక్టోబర్ 1వ తేది నుండి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే సిపిఆర్‌వో స్వప్నిల్ వెల్లడించారు. దీనికి తోడు రద్దీ అధికంగా ఉండడంతో రిజర్వేషన్ లేనివారు సైతం రిజర్వేషన్ బోగీలలో ఎక్కడం, రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు అసౌకర్యం కల్పించడం లాంటి అనేక వివిధాలు తలెత్తనున్న దృష్ట్యా అన్ని తరగతులలో రిజర్వేషన్ కోటాలో ప్రయాణిస్తున్న పాసింజర్లు రైల్వే టికెట్ చెకింగ్ అధికారులకు తప్పనిసరిగా ఓరిజనల్ ఐడి ప్రూఫ్‌చూపించవల్సి ఉంటుందని రైల్వే అధికారులు వెల్లడించారు. దీనికి తోడు ఆక్టోబర్ 1వ తేది నుండి 31వ తేది వరకు ఈ స్పెషల్ డ్రైవ్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు స్వప్నిల్ వెల్లడించారు. మల్టిపుల్ టికెట్స్ బుక్ చేసి ఉంటే అందులో ఒకరిద్దరి వద్దనైన ఓరిజనల్ ఐడి ప్రూఫ్ ఉండాలని లేకుండా ఆ టికెట్‌లో ఉన్న అందరిని టికెట్ లెస్ ప్రయాణికులు రైల్వే శాఖ పరిగణిస్తుందని ఆయన వెల్లడించారు. అన్ రిజర్వ్‌డ్ టికెట్‌లను పరిశీలిస్తామని రైల్వే అధికారులు వెల్లడించారు. సాధారణ టికెట్లు తీసుకుని రిజర్వేషన్ బోగీలో ప్రయాణం చేస్తే.. రైల్వేశాఖ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎలాంటి టికెట్ లేని వారికి మినిమం 500 రూపాయల జరిమానా విధిస్తామని రైల్వే అధికారులు వెల్లడించారు. ఇది ఇలా ఉండగా, సికింద్రాబాద్ నుండి బాలార్షా సెక్షన్‌ల మధ్య ఉత్తర తెలంగాణ జిల్లాలలో సద్దుల బతుకమ్మ, దసరా పండుగను అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకుంటారని దీనికి తోడు మరో 15రోజుల్లోనే దీపావళి పండుగను తెలంగాణ ప్రాంతంలో లక్ష్మిదేవి నోములతో జరుపుకుంటారని దీనిని దృష్టిలో పెట్టుకుని లక్షలాది మంది ప్రయాణికులు ఈ 45రోజులపాటు అధిక సంఖ్యలో ప్రయాణం చేస్తారని రైల్వే అధికారులు ఈ సెక్షన్‌ల మధ్య ఉన్న ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని ప్రత్యేక రైళ్లు నడిపి, సికింద్రాబాద్, భువనగిరి, ఆలేర్, జనగాం, ఖాజీపేట్, జమ్మికుంట పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల్, బెల్లంపల్లి, అసిఫాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్, బలార్షా స్టేషన్‌లలో ప్రత్యేక రైళ్లకు ఆల్టింగ్ కల్పిస్తే ప్రయాణికులు సౌకర్యంగా ఉంటుందని ప్రజలు రైల్వే శాఖ అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.



సమర్థవంతంగా, అంకితభావంతో విధులు నిర్వహిస్తే మంచి గుర్తింపు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

ఉద్యోగ విరమణ పొందిన గోదావరిఖని వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ బొజ్జ సురేందర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: సమర్థవంతంగా, అంకితభావంతో విధులు నిర్వహిస్తే మంచి గుర్తింపు లభిస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. రామ గుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్, గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన బొజ్జ సురేందర్‌ను బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ అనేది సహజమైన ఘట్టమని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ సురేందర్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఎలాంటి అవసరం వచ్చినా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీపీ హామీ ఇచ్చారు. సురేందర్, ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించా లని, ఆయన పిల్లలు ఉన్నత స్థాయికి ఎదిగి జీవితంలో మరిన్ని విజయా లు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, భీమేష్, ఆర్ ఐ మల్లేశం, సీసీ సందీప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు తిరుపతి, సభ్యులు కపిల్, సురేందర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రైతు కష్టాలు పట్టవా?..

విద్యుత్ సమస్యలు తీర్చరా!..

మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్..

132 కేవీ సబ్‌స్టేషన్ ఎదుట బీజేపీ ఆందోళన..

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ఇవ్వాలని డిమాండ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త: రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించి వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు సుగ్లాంపల్లి 132 కేవీ సబ్‌స్టేషన్ ఎదుట బుధవారం మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. అనంతరం విద్యుత్ డీఈకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కట్కూరి సత్యనారాయణరెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు, మహిళా, యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

